
సాక్షి 24|7
చిత్తూరు
సోమవారం 21-8-2017



అంబేడ్కర్ న్యాయ కళాశాలలో అభ్యర్థుల హాల్ టికెట్ల పరిశీలిస్తున్న సిబ్బంది

స్విమ్స్ ఖజానా ప్రైవేటుకు నజరానా



అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లు మారింది స్విమ్స్ పరిస్థితి. మామ నందమూరి తారక రామారావు ఎంతో ఉన్నతాశయంతో స్విమ్స్‌ను ఏర్పాటు చేశారు. కరువు గడ్డకు మారుపేరైన రాయలసీమ రోగులకు అతితక్కువ ధరకే మెరుగైన వైద్యసేవలందించాలని భావించారు. ఆ దిశగానే అడుగులు వేశారు. కానీ ఇప్పుడు ఆయన అల్లుడు, సీఎం చంద్రబాబునాయుడు పేద రోగులను గాలికొదిలి తన బంధుగణం, ఇతర కాంట్రాక్టర్ల లబ్ధి కోసం సవాలక్ష ఎత్తులు వేస్తున్నారు. నిబంధనలు తుంగలో తొక్కుతూ ఆస్పత్రి మొత్తాన్ని ప్రయివేటు పరం చేస్తున్నారు. దీనిపై కనీసం టీటీడీ ఉన్నతాధికారులు కూడా నోరుమెదపకపోవడం విమర్శలకు తావిస్తోంది.

- ప్రయివేటు వైపు స్విమ్స్ అడుగులు
- వంద డయాలసిస్ మిషన్ల ధారాదత్తం
- మెడికల్ షాపులు, స్కానింగ్‌లదీ అదే దారి
- కాంట్రాక్టర్ల లబ్ధి కోసం సవాలక్ష ఎత్తులు
- కన్నెత్తి చూడని టీటీడీ అధికారులు
- అవస్థల్లో పేదరోగులు

తిరుపతి మెడికల్ : రాయలసీమ రోగులకు మెరుగైన వైద్యసేవలందించడంలో స్విమ్స్ మేటి. ఇక్కడ ప్రతి పేదవాడికీ అతి తక్కువ ధరకే నాణ్యమైన వైద్యసేవలందేవి. కానీ ఇప్పుడు అన్నీ ప్రయివేటు పరమవుతున్నాయి. వీటిపై ఏ ఒక్కరూ నోరుమెదపకపోవడం రోగులకు శాపంగా మారుతోంది. రాయలసీమ రోగులకు తక్కువ ధరకే డయాలసిస్

- మిగతా 2లో ▶

ప్రశాంతంగా జేసీజే పరీక్ష

523 మంది హాజరు

తిరుపతి లీగల్ : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి అంబేడ్కర్ న్యాయ కళాశాలలో జరిగిన జూనియర్ సివిల్ జడ్జి (జేసీజే) పోస్టుల రాతపరీక్షకు 523 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 23 పోస్టులకు రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా నుంచి 634 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. శనివారం 111 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్షకు హాజరైన 523 మందిలో ఆరుగురు దివ్యాంగులు, ఒక అంధ న్యాయవాది పాల్గొనడం విశేషం. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవీన్‌రావు, రిజిస్ట్రార్ డాక్టర్ నాగార్జున, జిల్లా జడ్జి దుర్గారావు, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి ఎస్‌వి నరసింహరాజులు పరీక్షను పర్యవేక్షించారు. జిల్లాలోని

- మిగతా 2లో ▶

పడితే బతుకులు శిథిలం



జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరు కుని పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. శిథిల భవ నాలపై 'సాక్షి' ఫోకస్

సెంటర్‌స్ప్రెడ్‌లో

అంతర్జాతీయ వేదికపై చిత్తూరు కీర్తి



లాస్ ఏంజెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీసు క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన డీఎస్పీ రామ్‌కుమార్‌కు చిత్తూరులో ఘన స్వాగతం లభించింది. ఏఎస్పీ రాధిక ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ ఆయన్ను ఘనంగా సన్మానించింది.

6లో

దోపిడీదారి

- చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి విస్తరణలో గోల్‌మాల్
- పరిహారం సొమ్మును అడ్డగోలుగా దక్కించుకునేందుకు యత్నాలు
- ఇండస్ట్రియల్ ముసుగులో అధికారపార్టీ నేతల దోపిడీ
- ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే నిజాలు వెలుగులోకి..



రోడ్డు విస్తరణకు సంబంధించి భవనానికి ఇచ్చిన మార్కింగ్‌లు

చెన్నై-బెంగళూరు జాతీయ విస్తరణ పనుల్లో అధికార పార్టీ నాయకుల అడ్డగోలు దోపిడీ మరోసారి బట్టబయలైంది. వడ్డించేవాడు మనవాడైతే.. బంతిలో ఎక్కడ కూర్చున్నా ఒకటే అన్న చందంగా భూ నష్టపరిహారం సొమ్మును దోచుకునేందుకు కొందరు నాయకులు పక్కా వ్యూహాలు రచిస్తున్నారు. రోడ్డు విస్తరణలో కేవలం ఇంటి ప్రహరీ గోడ పోతున్నా కోట్లు వసూలు చేసేందుకు సిద్ధమైపోతున్నారు.

చిత్తూరు (కలెక్టరేట్):

ప్రభుత్వం మనది.. ప్రజాప్రతినిధులు మనవారే.. ప్రభుత్వ సొమ్మును దోచుకునేందుకు ఇక అడ్డేలేదు. ఇదీ కొందరు స్వార్థపరులు జాతీయ రహదారి విస్తరణ నష్ట పరిహారంలో అవలంబిస్తున్న విధానం. రహదారి విస్తరణలో నష్టపోతున్నది గోరంతైతే ఆ ముసుగులో పరిహారం కొండంత దోచుకునేందుకు స్కెచ్ సిద్ధం చేసుకున్నారు. చెన్నై-బెంగళూరు జాతీయ

మిగతా 2వ పేజీలో ▶

వేడుకగా పల్లకీల సేవ



శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి ఆడికృత్తిక ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఇందులో భాగంగా చివరి రోజు పల్లకీల సేవను వేడుకగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్, ఈఓ భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జేసీజే పరీక్ష

▶ మొదటిపేజీ తరువాయి

వివిధ ప్రాంతాలకు చెందిన న్యాయమూర్తులు, కోర్టు సూపరింటెండెంట్‌లు ఇన్విజలేటర్లుగా వ్యవహరించారు. పరీక్ష రాయనున్న అభ్యర్థుల హాల్‌టికెట్లను కోర్టు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష పత్రాలను ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు కట్టుదిట్టమైన భద్రత నడుమ తరలించారు.

భద్రత నడుమ పరీక్ష..

జేసీజే పరీక్ష అత్యంత భద్రత నడుమ పరీక్షను హైకోర్టు నిర్వహించింది. డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, అలిపిరి సీఐ శ్రీనివాసులు, ఇద్దరు ఎస్‌ఐలు, ట్రాఫిక్ సీఐ, సుమారు 40 మంది పోలీసులు భద్రత చేపట్టారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లే అభ్యర్థులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేసి పరీక్ష కేంద్రంలోకి పంపారు. పరీక్ష కేంద్రంలో ప్రతి గదిలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అభ్యర్థులు ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు, ఇతర చర్యలకు పాల్పడకుండా న్యాయమూర్తులు పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లే అభ్యర్థులు ఇదివరలో హైకోర్టు ప్రకటించిన విధంగా వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకుని వెళ్లకుండా పోలీసులు ముందుగానే వాటిని తీసేశారు.

నారాయణదాసు జయంతి ఉత్సవాలు ప్రారంభం



గోదాదేవి కల్యాణ హరికథ గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సీవీఎస్‌వో రవికృష్ణ తదితరులు



ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

తిరుపతి కల్చరల్:

హరికథా పితామహుడు శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతి ఉత్సవాలు మహతి కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నారాయణదాస చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. సమావేశంలో విజయవాడకు చెందిన శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానందప్రసాద్ ' నారాయణదాస తెలుగు అనువాద లలితా సహస్రనామం తల్లి విన్కి' అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. లలితా సహస్రనామం విశిష్టతను తెలుగు వారందరూ అర్థం చేసుకునేలా అనువదించారని వివరించారు. నారాయణదాస ఎన్నో తెలుగు పదాలకు జీవం పోశారని, 1,500 పదాలతో అచ్చ తెలుగు పదాలతో నిఘంటువును రూపొందించారని తెలిపారు. టీటీడీ సీవీఎస్‌వో ఆర్‌కే. రవికృష్ణ మాట్లాడుతూ నారాయణదాస వారు తెలుగు భాషకు ప్రపంచ ఖ్యాతి తెచ్చారని కొనియాడారు. కలియుగంలో నామ సంకీర్తన వైశిష్ట్యాన్ని తెలియజేశారని పేర్కొన్నారు. సమాజానికి చక్కటి ధార్మిక సందేశాన్ని అందించారని వివరించారు. అనంతరం టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు మాట్లాడుతూ హరికథ ప్రాచుర్యానికి నారాయణదాస విశేష కృషి చేశారని తెలిపారు. సంగీతం, సాహిత్యం, నాట్యం, అభినయం కలిపి హరికథను సమాహార కళగా తీర్చిదిద్దారని వివరించారు. రాజశేఖరుని లక్ష్మీపతిరావు భాగవతులు రచించిన 'గోదాదేవి కల్యాణము(హరికథ) గ్రంథాన్ని సీవీఎస్‌వో ఆవిష్కరించారు. తర్వాత అతిథులను శాలువతో ఘనంగా సత్కరించారు. చివరిగా గుంటూరుకు చెందిన ధూళిపాల శివరామకృష్ణ గానం చేసిన 'ప్రహ్లాద హరికథ' శ్రోతలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీపీపీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, టీటీడీ డీఈవో రామచంద్ర, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ వైవీఎస్.పద్మావతి, హరికథా విభాగాధిపతి ఎంవీ.సింహాచలశాస్త్రి, అధ్యాపకులు, విద్యార్థులు, నగర వాసులు పాల్గొన్నారు.

సంగీత కళాశాలలో..

హరికథా పితామహునిగా వినుతికెక్కిన శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస జయంతిని పురస్కరించుకొని ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి ఆదివారం ఘనంగా పుష్పాంజలి ఘటించారు. కళాశాల ప్రిన్సిపాల్ వైవీఎస్.పద్మావతి, హరికథా విభాగాధిపతి ఎంవీ.సింహాచలశాస్త్రి నారాయణదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థులు బృందగానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఖజానా ప్రైవేటుకు నజరానా

▶ మొదటిపేజీ తరువాయి

సేవలందించేందుకు టీటీడీ రూ.12 కోట్లతో 100 డయాలసిస్ మిషన్ల సామర్థ్యంతో నూతన డయాలసిస్ భవనం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 60 డయాలసిస్ మిషన్లు ఏర్పాటుతోపాటు కరెంటు బిల్లు, గ్యాస్, 20 మంది టెక్నీషియన్లు, ఒక డాక్టర్లు, పరిపాలనాధికారి, నీటి సరఫరా తదితరాలను టీటీడీయే భరిస్తోంది. కానీ వైద్యఆరోగ్యశాఖ మంత్రి నిబంధనలను తుంగలో తొక్కుతూ ఓఎస్‌డీకి అనుచరులుగా ఉన్న నెప్రోప్లస్ సంస్థకు నిర్వహణ బాధ్యత కట్టబెట్టేశారు. కేవలం పర్యవేక్షణకు నెలకు రూ.50 లక్షల దాకా అప్పనంగా చెల్లిస్తున్నారు. ఇందులో స్విమ్స్‌లో పనిచేసే ఇద్దరు డెప్యూటీ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

అన్నీ ప్రయివేటు పరం

స్విమ్స్‌కు నిత్యం 1,500 నుంచి 2 వేల మంది రోగులు వస్తుంటారు. వీరి కోసం మూడు మెడికల్ షాపులున్నాయి. వీటిని సంస్థ ప్రయోజనాలకంటే వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇప్పటికే ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేశారు. 25 విభాగాలకు సంబంధించిన వైద్యసేవల్లో ప్రస్తుతం నెఫ్రాలజీ, రేడియాలజీ విభాగాలను అవసరం లేకపోయినా ప్రయివేట్ పరంచేశారు. మిగిలిన సేవలను సైతం అదే దారిలో నడిపిస్తున్నారు.

ప్రయివేటు వైపు వేగంగా అడుగులు..

స్విమ్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసే ఓ డాక్టరు ఎస్ఎల్ డయాగ్నోస్టిక్ సంస్థ పేరుతో రుయాలోని రోగులకు సీటీ స్కానింగ్ చేసే కాంట్రాక్ట్ బాధ్యతను దక్కించుకున్నాడు. ఇక్కడకు రోజుకు వంద కేసులు వెళ్తుంటాయి. ఒక్కో రోగి నుంచి రూ.850 వసూలు చేస్తున్నారు. అంటే నెలకు దాదాపు రూ.25 లక్షలపైమాటే. సంవత్సరానికి మూడు కోట్లకుపైగా రాబడి వస్తోంది. ఇక్కడి సీటీ స్కానింగ్ మిషన్ ఖరీదు రూ.1.35 కోట్లు. ఏడాదిలో మిషన్ విలువ కంటే ఎక్కువ మొత్తంలో సమకూరుతోంది. ఇదే తరహాలో స్విమ్స్‌లోని సీటీ స్కానింగ్ వ్యవస్థనూ ప్రయివేటుపరం చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. స్విమ్స్‌లో రోజుకు వంద నుంచి 150 మంది రోగులకు సీటీ స్కానింగ్ చేస్తుంటారు. ఒక్కో రోగి నుంచి రూ.2,500 వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన రోజుకు రూ.3,75,000, నెలకు 1,12,50,000, ఏడాదికి రూ.13,50,00,000 వస్తోంది. ఈ రాబడి స్విమ్స్ అభివృద్ధికి తోడ్పాటునిస్తోంది. డెప్యూటీ డైరెక్టర్లు దీన్ని ప్రయివేటు పరం చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే బినామీలను రంగంలోకి దించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో మరో నెలలో కాంట్రాక్ట్ పద్ధతిన దక్కించుకునేందుకు వేగంగా పావులు కదుపుతున్నారు.

స్విమ్స్‌ను ప్రక్షాళన చేయాలి



టీటీడీ నిధులతో స్విమ్స్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. సంస్థలో జవాబుదారీతనం లేదు. టీటీడీ ఈవో సైతం తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. సంస్థను కాపాడాల్సిన డెప్యూటీ డైరెక్టర్లే బినామీల అవతారమెత్తి టీటీడీ నిధులు స్వాహా చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇకనైనా టీటీడీ ఈవో, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి కళ్లుతెరవాలి. స్విమ్స్ పాలన, వైద్యసేవలను ప్రక్షాళన చేయాలి.

-పి.నవీన్‌కుమార్‌రెడ్డి, కన్వీనర్, రాయలసీమ పోరాట సమితి

దోపిడీ దారి



భవనం సమీపంలో నిర్మించిన షెడ్డు, పునాది గోడలు

▶ మొదటిపేజీ తరువాయి

రహదారిని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తమిళనాడు, కర్ణాటకల్లో ఆరులైన్‌ల రోడ్డుగా విస్తరించింది. పనులు కూడా పూర్తి చేసింది. మార్గం మధ్యలోని చిత్తూరు జిల్లాలో కర్ణాటక సరిహద్దు నంగిలి నుంచి తమిళనాడు సరిహద్దు రాణిపేట వరకు ఉన్న 63 కిలో మీటర్ల దూరం విస్తరణ పనులు చేపట్టాల్సి ఉంది. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం గత ఏడాది అనుమతులు ఇస్తూ, నిధులను కేటాయించింది. అప్పటి నుంచి జాతీయ రహదారి వెడల్పు కోసం అధికారులు భూసేకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందుకుగాను జాతీయ రహదారి అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు కూడా భూములు, పంటల పరిహారం వివరాలను సేకరించారు. ఇందులో బాగంగా చిత్తూరుకు సమీపంలోని యాదమరి మండలానికి చెందిన లక్ష్మయ్యపూరు, గాండ్ల కొత్తూరు, వరిగపల్లె, బైపాస్ రోడ్డు సర్కిల్ సమీపంలోని భూముల విలువను ఎకరాకు రూ. 14 లక్షల మేరకు నిర్ణయించారు. ఇక్కడి నుంచే అసలు తంతు ప్రారంభమైంది.

లెక్కలు కట్టిందిలా..

జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూముల సేకరణలో పలుచోట్ల వ్యవసాయ భూములు, నివాస స్థలాలు, కోళ్లఫారాలు కోల్పోవాల్సి వస్తోంది. ఇందుకుగాను అధికారులు భూములతో పాటు కోల్పోతున్న భవనాలు, కోళ్ల ఫారాలకు కూడా నష్టపరిహారాన్ని విడివిడిగా లెక్కకట్టారు. ఈ లెక్కల మేరకు చూస్తే అడుగు విస్తీర్ణానికి గాను రూ. 550 చొప్పున పరిహారాన్ని లెక్కగట్టినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అయితే విశ్వేశ్వరయ్య సర్కిల్ నుంచి చిత్తూరువైపు ఉన్న భూముల లెక్కల్లో మాత్రం పక్కా దోపిడీ కనిపిస్తోంది. ఇక్కడ 2009లో ఏర్పాటు చేసిన ఓ సంస్థకు మాత్రం నష్టపరిహారాన్ని ఏకంగా ఐదింతలు పెంచడం గమనార్హం. ఈ సంస్థకు చెందిన భవనం ప్రహరీ గోడ మాత్రమే జాతీయ రహదారి విస్తరణలో పోతున్నట్లు అధికారులు మార్కింగ్ వేశారు. ఈ ప్రహరీ గోడకు ఆవరణలో దాదాపు 600 అడుగుల మేరకు మాత్రమే రహదారిలో కలుస్తున్నట్లు ఆ మార్కింగ్ చూపిస్తుంది. అయితే నష్టపరిహారం చెల్లింపు లెక్కల్లో మాత్రం 678 చదరపు మీటర్ల మేరకు స్థలం నష్టపోతున్నట్లు చూపెట్టారు. ఈ లెక్కన 6,582 చదరపు అడుగులు స్థలంతోపాటు, మూడంతస్థుల భవనంలో కొంత నష్టపోతున్నట్లు లెక్కల్లో చూపారు. ఇందుకు అనుగుణంగానే నకిలీ మార్కింగ్ వేశారు. తరువాత ఆ మార్కింగ్‌ను కొట్టివేసి ప్రహరీగోడ మాత్రం తొలగించే విధంగా మరో మార్కింగ్‌వేశారు. ఈ మార్కింగ్‌కు నేరుగానే పొలాల్లోనూ మార్కింగ్ వేసివుండడం గమనార్హం.

పరిశ్రమ పేరుతో..

అధికార పార్టీకి చెందిన ఓ ప్రైవేటు సంస్థ యజమానికి మాజీ మంత్రి అండదండలు మెండుగా ఉన్నాయి. రహదారి విస్తరణలో కోల్పోతున్న తన సంస్థకు చెందిన భవనానికి ఇండస్ట్రియల్ ముసుగులో అధిక మొత్తంలో ప్రభుత్వ నిధులను కేటాయింపు చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా కోల్పోతున్న భూమికి మాత్రం సమీప పొలాల రైతులతో సమానంగానే నష్టపరిహారం చూపించుకున్నారు. అయితే భవనానికి మాత్రం నిబంధనల ప్రకారం రూ. 52 లక్షలు రావాల్సి ఉంది. ఆయన కోల్పోతున్న సర్వేనంబరు 492–2 లో 10 సెంట్ల భూమి కి రూ. 2.34 లక్షలతో పాటు ప్రభుత్వం ఇచ్చే మరో నూరుశాతం పరిహారం కలుపుకుని మొత్తం రూ. 1.08 కోట్లు చెందాల్సి ఉంది. అయితే ఆయన వేసుకున్న ప్రణాళికా ప్రకారం అయితే భవనం పోతున్నట్లు మార్కింగ్‌లో కనబడకపోయినా, లెక్కల్లో మాత్రం మూడంతస్థుల భవనంలో కొంత మేరకు కోల్పోతున్నట్లు చూపారు. దీనికితోడు భవనం సమీపంలో చిన్నపాటి షెడ్డును నిర్మించి, అనవసరంగా పునాదిగోడలు నిర్మించి వాటికి సైతం నష్టపరిహారం కిందకు చేర్చారు. ఇలాంటి తప్పుడు లెక్కలతో మొత్తం రూ. 2.77 కోట్ల మేరకు ప్రభుత్వ సొమ్మును అప్పనంగా దోచేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ విషయమై ఆర్ అండ్‌బీ, జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులను సంప్రదించగా తమకు ఏమీ సంబంధం లేదని పేర్కొంటున్నారు. ఈ భవనంలో విలువైన పరికరాలు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ భవనం ముందుభాగంలో గ్లాస్, లోపల కంప్యూటర్లు ఉంచేందుకు ఏర్పాటు చేసిన వైరింగ్ మాత్రమే ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైన నష్టపరిహారం విషయంలో తుది నిర్ణయం తీసుకునే బాధ్యత మాత్రం రెవెన్యూ విభాగందే కాబట్టి, ఆ విభాగం ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారిస్తే ఈ దోపిడీ బాగోతం వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

రెండు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

పలమనేరు, కర్ణాటకలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. పోలీసులు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.


మృతిచెందిన మహ్మద్ నిజాం


నారదరెడ్డి (ఫైల్)

ట్రాక్టర్ ఢీకొని..

పలమనేరు : ట్రాక్టరు ఢీకొనడంతో బాలుడు మృతిచెందిన సంఘటన ఆదివారం పలమనేరులో జరిగింది. స్థానిక ప్రభుత్వాస్పత్రి వెనుక వీధికి చెందిన రఫీ కుమారుడు మహ్మద్ నిజాం(7) ఆడుకుంటూ వీధిని దాటుతున్నాడు. అదే సమయంలో వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన బాలుడిని కుటుంబ సభ్యులు ఆటోలో ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు 108లో చిత్తూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో బాలుడు మృతిచెం దాడు. కేసు దర్యాప్తులో ఉంది.

కర్ణాటకలో రెడ్డివారిపల్లెవాసి మృతి

నిమ్మనపల్లె: శ్రావణమాసంలో చివరి శనివారం దైవదర్శనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె వాసి మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. నిమ్మనపల్లె మండలం అగ్రహారం పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన గుల్లా నారదరెడ్డి (55), ఉదయకుమార్‌రెడ్డి బైక్‌లో కర్ణాటకలోని కోటిలింగాల క్షేత్రాన్ని సందర్శించేందుకు శనివారం వెళ్లారు. దైవదర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో కర్ణాటకలోని బేతమంగళం సమీపంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. నారదరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయకుమార్‌రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. నారదరెడ్డిని స్థానికులు ముల్‌బాగళ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య రమాదేవి, కుమారుడు అభిషేక్‌రెడ్డి ఉన్నారు. మృతదేహాన్ని ఆదివారం రెడ్డివారిపల్లెకు తీసుకువచ్చి దహనక్రియలు చేశారు. మాజీ ఎంపీపీలు ప్రతాప్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు యుగంధర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో



వి.కోట : పేర్నంబట్ రోడ్డులోని ఆళ్వారుపల్లె మలుపు వద్ద ఆదివారం ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొంది. దీంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని చింతమాకులపల్లెకు చెందిన వెంకట్రమణ(22) ద్విచక్ర వాహనంలో వి.కోటకు బయలుదేరాడు. ఆళ్వారుపల్లె వద్ద వేగంగా వచ్చిన ఆటో ఢీకొంది. దీంతో వెంకట్రమణ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని 108 ద్వారా వి.కోట సీహెచ్‌సీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్యారమ్స్‌లో బెట్టింగ్..

పోలీసుల అదుపులో యువకులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో కొందరు యువకులు క్యారమ్స్ ఆటలో బెట్టింగ్ నిర్వహిస్తుండటంతో పోలీసులు పట్టుకున్నారు. నగరంలోని రామ్‌నగర్ కాలనీలో కొంతమంది యువకులు రోజూ క్యారమ్ బోర్డు ఆడుతున్నారని, పెద్దమొత్తంలో బెట్టింగ్ కాస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఆదివారం ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు ఫోన్‌లో తెలిపాడు. టూటౌన్ ఎస్‌ఐ రవిప్రకాష్‌రెడ్డి తన సిబ్బందితో వెళ్లి రామ్‌నగర్ కాలనీ లోపల క్యారమ్స్ ఆడుతున్న పలువురు యువకుల్ని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి నగదు సైతం స్వాధీనం చేసుకున్నారు. యువకుల కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్దసంఖ్యలో టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం యువకుల్ని విచారించి పంపించేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని సంతపేట ఇందిరానగర్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శివకుమార్ (35) వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తోటపాళ్యంకు చెందిన శివకుమార్ ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చుని వెళుతుండగా చిత్తూరు నుంచి కాణిపాకం వైపు త్రిబుల్స్ వెళుతున్న బుల్లెట్ వాహనం ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శివకుమార్ కాలు విరిగింది. స్థానికులు ఇతన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ ఎస్‌ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దిగువసాంబయ్యపాలెంలో రోడ్డు వివాదంపై ఘర్షణ

- 17 మందికి తీవ్ర గాయాలు




గాయపడిన వెంకటరెడ్డి, మునిరెడ్డి, మునెమ్మ

తొట్టంబేడు : మండలంలోని దిగువ సాంబయ్యపాలెంలో ఆదివారం రోడ్డు వివాదంపై జరిగిన ఘర్షణలో 17 మంది గాయపడ్డారు. టూటౌన్ ఎస్‌ఐ భాస్కర్‌నాయక్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన మునిరెడికి 3.5 ఎకరాల డీకేటీ పొలం ఉంది. దీని పక్కనే దిగువన వీరారెడ్డి పొలం ఉంది. మూడు రోజుల క్రితం వీరారెడ్డి తన పొలంలోకి దారి ఇవ్వాలని మునిరెడ్డిని అడిగాడు. పొలం మధ్యలో నుంచి కాకుండా పక్క నుంచి రోడ్డు వేసుకోవాలని మునిరెడ్డి చెప్పాడు. ఆదివారం ఉదయాన్నే వీరారెడ్డి జేసీబీతో మునిరెడ్డి పొలం మధ్యలో రోడ్డు వేశాడు. ఈ విషయం తెలుసుకున్న మునిరెడ్డి తమ్ముడు రామిరెడ్డి, చల్లారెడ్డి, మునెమ్మ వెళ్లి తమ పొలంలో రోడ్డు ఎందుకు వేస్తున్నావని నిలదీశారు. ఈ క్రమంలో వీరారెడ్డి వర్గీయులు దాడిచేశారు. దీంతో రామిరెడ్డి, చల్లారెడ్డి, మునెమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయాన్ని తెలుసుకున్న మునిరెడ్డి కొం తమందిని తీసుకుని వీరారెడ్డిని అడిగేందుకు ఇంటికి వెళ్లాడు. అక్కడ ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. ఇరువర్గాలకు చెందిన మునిరెడ్డి(55), వెంకటరెడ్డి (32),ప్రభాకర్(23), పోలిరెడ్డి (31), సుబ్బమ్మ(45), వెంకటసుబ్బయ్య(55),వీరారెడ్డి(60), అంకమ్మ(55), బాలాజీరెడ్డి(30), వెంకటలక్ష్మి(40), కృష్ణారెడ్డి(28), రామిరెడ్డి(63), మునెమ్మ(51), చెంగారెడ్డి(49), గంగమ్మ(60 గాయపడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినాయకచవితి చందా వివాదం

- పోలీసులు, గ్రామస్తుల మధ్య ఘర్షణ
- వాహనాన్ని ధ్వంసం చేసిన గ్రామస్తులు
- ప్రాణభయంతో పరుగులు తీసిన పోలీసులు


ధ్వంసమైన వ్యాన్


గుమికూడిన గ్రామస్తులు

బుచ్చినాయుడుకండ్రిగ : వినాయక చవితి చందా విషయమై పోలీసులు, గ్రామస్తుల మధ్య నెలకొన్న వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ సంఘటన మండలంలోని పద్మావతిపురం వద్ద ఆదివారం జరిగింది. కొంతమంది యువకులు కేటీరోడ్డుపై వెళుతున్న వాహనాలను వినాయక చవితి చందా వసూలు చేస్తున్నారు. ఆదివారం తిరుపతికి చెందిన ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి సిబ్బందితో కలిసి చెన్నై నుంచి ఎర్రచందనం స్మగ్లరును తీసుకుని వ్యాన్‌లో తిరుపతికి వెళుతున్నారు. ఆ వ్యానను యువకులు అడ్డుకున్నారు. పోలీసు సిబ్బంది రూ.10 ఇచ్చారు. దీంతో యువకులు పోలీసు సిబ్బందిని దుర్భాషలాడారు. ఈ క్రమంలో ఒక యువకుడిపై కానిస్టేబుల్ చెయ్యి చేసుకున్నాడు. దీంతో యువకులకు, టాస్క్ ఫోర్సు సిబ్బంది మధ్య మాటల యుద్ధం జరిగింది. ఇది తెలుసుకున్న పద్మావతిపురం గ్రామస్తులు, యువకులతో కలిసి టాస్క్‌ఫోర్సు సిబ్బందిపై దాడికి దిగారు. పోలీసులమని చెప్పినా వినకుండా వాహనాన్ని ధ్వంసం చేశారు. భయందోళనకు గురైన టాస్క్‌ఫోర్సు సిబ్బంది వ్యాన్ వదిలేసి బస్సు ఎక్కి బుచ్చినాయుడుకండ్రిగలోని పోలీసుస్టేషన్‌కు వచ్చి ఎస్‌ఐ రామ్‌మోహన్‌కు వివరించారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి వ్యాన్‌ను తీసుకుని పోలీసుస్టేషన్‌కు వచ్చారు. జరిగిన గొడవను జిల్లా అధికారుల దృష్టికి తెలియజేశామని, వారి అదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రామ్‌మోహన్ తెలిపారు.

ద్విచక్రవాహనం బోల్తా- ఇద్దరికి తీవ్ర గాయాలు

మదనపల్లె సిటీ : ద్విచక్ర వాహనం బోల్తా పడి ఇద్దరు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. బాధితుల కథనం మేరకు ములకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన రత్నయ్య(40), కురబలకోట మండలం సర్కారుతోపుకు చెందిన బాషా(32) భవన కార్మికులుగా పని చేస్తున్నారు. వీరు ఉదయం దిచక్ర వాహనంలో కురబలకోట వైపు వెళుతూ రైల్వే గేటు వద్ద అదుపుతప్పి పడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. వారిని స్థానికులు 108లో మదనపల్లె ఏరియా ఆస్పత్రికి తరలించారు. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘాట్ రోడ్డులో జీపు బోల్తా



సాక్షి, తిరుమల : తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే మొదటి ఘాట్ రోడ్డులో 16వ మలుపు వద్ద ఆదివారం జీపు బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు భక్తులకు గాయాలయ్యాయి. వారిని అంబులెన్స్‌లో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అతివేగంతోనే జీపు బోల్తా పడిందని ప్రయాణికులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


మృతిచెందిన వెంకట్రామప్ప (వృత్తంలో ఉన్న వ్యక్తి)

రాళ్లబూదుగూరు (శాంతిపురం): శాంతిపురం మండలంలోని కొండతిప్పనపల్లిలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన వెంకట్రామప్ప(38) రాయి కొట్టే కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం సెలవురోజు కావడంతో ఉదయం ఆలస్యంగా బయలుదేరి సమీపంలోని రామిగానిపల్లి వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం రామిగానిపల్లి వద్ద ఉన్న రాతి గుట్టల వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండగా బంధువులు గమనించి ద్విచక్ర వాహనంపై రాళ్లబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆస్పత్రిలో డాక్టరు అందుబాటులో లేకపోవడంతో నర్సులు పరిక్షించి అప్పటికే మృతిచెందాడని ధ్రువీకరించారు. మృతదేహాన్ని బైక్‌లో స్వగ్రామానికి తరలించేందుకు ప్రయత్నించగా ఆస్పత్రి అడ్డుకున్నారు. అంబులెన్స్‌లో పంపిస్తామని చెప్పి పంపారు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రాళ్లబూదుగూరు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

పళ్లిపట్టు: పళ్లిపట్టు, ఆర్కేపేట, తిరుత్తణి పరిసర ప్రాంతాల్లో బైక్ చోరీలకు పాల్పడుతున్న యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి 16 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వాహన చోరీలను నియంత్రించేందుకు డీఎస్పీ బాలచందర్ ఆదేశాల మేరకు పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. శనివారం రాత్రి షోళింగర్ రోడ్డులో తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో బైక్‌పై వచ్చిన ఓ యువకుడి రికార్డులు చూపాలని కోరారు. అతని వద్ద ఎలాంటి రికార్డులు లేకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. అతడు చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం అయ్యన్‌కండ్రిగ గ్రామానికి చెందిన ధనశేఖర్(30)గా తెలిసింది. అతని వద్ద విచారణ జరిపి 15 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

రైతులకు వ్యవసాయ శాఖ రాయితీలు

వరదయ్యపాళెం: వ్యవసాయశాఖ రైతులకు రాయితీపై వివిధ వ్యవసాయ పరికరాలను అందజేస్తోంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు కొన్ని పరికరాలను 100 శాతం, సన్న, చిన్నకారు రైతులకు 50–90 శాతం, పెద్ద రైతులకు 50 శాతం రాయితీతో యంత్రాలను వ్యవసాయ, ఉద్యానశాఖలు అందిస్తున్నాయి.

డ్రిప్ పద్ధతి

ఐదు ఎకరాల్లోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.2లక్షల విలువైన డ్రిప్ సామగ్రి ఉచితంగా అందిస్తారు. ఇదే సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, 5 నుంచి 10 ఎకరాలు ఉన్న రైతులకు 70శాతం రాయితీతో రూ. 2.8 లక్షలకు మించకుండా అందిస్తారు. 10 ఎకరాలు పైబడిన రైతులకు 80శాతం రాయితీపై రూ.4లక్షల విలువైన యూనిట్లను అందుకోవచ్చు.

స్ప్రింక్లర్లు, రెయిన్ గన్స్

అన్ని కులాలు, అన్ని తరగతుల రైతులకు (0.4 హెక్టార్ల నుంచి 1 హెక్టారు వరకు) స్ప్రింక్లర్లు, 2.50 కొలత కలిగి రూ.17998తో 25 పైపులను రాయితీపై రూ.8,999కు ఇస్తారు. హెక్టారు నుంచి 2 హెక్టార్ల వరకు అమర్చడానికి రూ.26,199 విలువ కలిగిన 7 స్ప్రింక్లర్లు, 3 అంగుళాల మఫ్‌పైపులను రూ.13,100కు అందిస్తారు. రెయిన్ గన్ల కోసం రూ.23,524 విలువ కలిగిన 25 పైపులను రూ.11,752కు అందజేస్తారు.

మరమ్మతులకు ఓకే

ప్రభుత్వ రాయితీతో డ్రిప్ ఏర్పాటు చేసుకుని, మరమ్మతులకు గురైన వాటి కోసం 50 శాతం రాయితీపై వాటర్ పైపులు, పిల్లర్లు, హెడ్ కంట్రోల్ యూనిట్లను మార్చుకునే సదుపాయం ఉంటుంది. వీటితో పాటు రాయితీపై ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, టార్పాలిన్ పట్టలు, గ్రూపులుగా తయారైతే పెద్ద పరికరాలైన వరికోత యంత్రాలు, సోలార్ పంపుసెట్లను కూడా అందజేస్తుంది వ్యవసాయ శాఖ.

కౌలు రైతులకు అవకాశం

ఐదేళ్లు నోటరీ చేసిన అగ్రిమెంటు ద్వారా కౌలు రైతులకు, కౌలుదారుకు ఉన్న మొత్తం భూమిని లెక్కలోకి తీసుకుని అన్ని రకాల రాయితీ పరికరాలు అందజేస్తారు.

దరఖాస్తు చేసుకోవడం ఇలా..

రాయితీపై డ్రిప్, స్ప్రింక్లర్, రెయిన్ గన్లను కావాలనుకునే రైతులు తమ ఆధార్ కార్డు, తహసీల్దార్‌తో ధ్రువీకరించిన భూమి యాజమాన్య పత్రం (1బి పత్రం) పాస్‌పోర్ట్ ఫొటోలు, రేషన్ కార్డుతో మీసేవ కేంద్రంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. సలహాల కోసం వ్యవసాయ శాఖను సంప్రదించాలి.

23నుంచి శిల్పారామంలో శత చండీయాగం

తిరుచానూరు : తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఈ నెల 23నుంచి 28వ తేదీ వరకు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఆకాంక్షిస్తు శత చండీయాగం నిర్వహించనున్నారు. తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలైలోని శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో ఈ యాగాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు వేళలా యాగపూజలు జరుగుతాయని పేర్కొన్నారు. 23వ తేదీన కోటప్పకొండలోని చిన్మయారణ్యం ఆశ్రమ పీఠాధిపతి శ్రీస్వామిని నిర్మలానంద అనుగ్రహ భాష్యం, 27న గాలిపాలెం వైకుంఠధామం పీఠాధిపతి శ్రీహరి చినవెంకయ్యస్వామి అనుగ్రహ భాష్యం ఉంటాయని తెలిపారు. 23న హైదరాబాద్‌కు చెందిన శ్రీశారదా నృత్యనికేతన్ కళాకారుల త్రిభువన శక్తి కూచిపూడి నృత్య రూపకం, 25న చెన్నైకి చెందిన అమర్నాథ్ ఘోష్ బృందం కూచిపూడి నృత్యం, 27న తిరుపతికి చెందిన నర్తక్ డ్యాన్స్ అకాడమీ భరతనాట్యం ఉంటాయని తెలిపారు. భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

తపాలా శాఖ వ్యాసరచన పోటీలు

పుత్తూరు: ఉన్నత పాఠశాల విద్యార్థులకు తపాలా శాఖ సెప్టెంబర్ 3వ తేదీన వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు పుత్తూరు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మణిగండన్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు 300 రూపాయలు ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 300 రూపాయల విలువైన మై స్టాంప్‌లతో పాటు సర్టిఫికెట్‌ను అందజేస్తామని చెప్పారు. 'మై ఫేవరెట్ టీచర్ హు ఇన్‌స్పైర్ మి'(నన్ను ప్రభావితం చేసిన ఉపాధ్యాయులు) అనే అంశంపై నిర్వహించే పోటీ పరీక్షలో తిరుపతి డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి కింద 5 వేల రూపాయలు, రెండో బహుమతిగా 3 వేల రూపాయలు, మూడో బహుమతిగా 2 వేల రూపాయలు అందజేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పాఠశాల తరఫున దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను జతచేసి ఈనెల 31వ తేదీలోపు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు 9494069610, 8919594348లకు సంప్రదించాలని మణిగండన్ సూచించారు.

నేడు క్రిస్టియన్ మైనారిటీ జీఓలపై అవగాహన

తిరుపతి కల్చరల్: యునైటెడ్ ఫాస్టర్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్టియన్ మైనారిటీ జీఓలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మార్టిన్ కాట్రగడ్డ ఒక ప్రకటనలో తెలిపారు. వెస్ట్ చర్చి కాంపౌండ్ ఆవరణలోని స్టూడెంట్ క్రిస్టియన్ సెంటర్‌లో ఉదయం 9.30 గంటలకు ఈ సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. 1983 నుంచి 2017 వరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓలన్నింటిపై ఏపీసీఎల్‌ఎఫ్ కన్వీనర్ అలీవర్‌రాయి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేస్తారని తెలిపారు. ఫాస్టర్ల సంఘ నాయకులు పాల్గొనాలని కోరారు.

విమాన ప్రయాణ వేళలు (సోమవారం)

1. హైదరాబాద్- తిరుపతి	స్పైస్‌జెట్	ఉ:8.10గంటలకు
2.తిరుపతి-హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ:8.30గంటలకు
3. హైదరాబాద్-తిరుపతి	ట్రూజెట్	ఉ:9.00గంటలు
4. తిరుపతి-హైదరాబాద్	ట్రూజెట్	ఉ:9.25గంటలు
5. హైదరాబాద్-తిరుపతి	స్పైస్‌జెట్	ఉ:10.45గంటలు
6. తిరుపతి-హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ:11.10గంటలు
7. విశాఖపట్నం-తిరుపతి	ఎయిర్ ఇండియా	ఉ:11.00గంటలు
8.తిరుపతి-విశాఖపట్నం	ఎయిర్ ఇండియా	ఉ:11.20గంటలు
9. హైదరాబాద్-తిరుపతి	ట్రూజెట్	మ:12.,20గంటలు
10. తిరుపతి-హైదరాబాద్	ట్రూజెట్	మ:12.45గంటలు
11.హైదరాబాద్-తిరుపతి	ఎయిర్ ఇండియా	మ:13.45గంటలు
12. తిరుపతి-హైదరాబాద్	ఎయిర్ ఇండియా	మ:14.20గంటలు
13. తిరుపతి-హైదరాబాద్	స్పైస్‌జెట్	మ:13.55గంటలు
14. తిరుపతి-హైదరాబాద్	స్పైస్‌జెట్	మ:14.15గంటలు
15. హైదరాబాద్-తిరుపతి	ఎయిర్‌కోస్టా	మ:15.35గంటలు
16.తిరుపతి-హైదరాబాద్	ఎయిర్‌కోస్టా	సా:16.00గంటలు
17. హైదరాబాద్-తిరుపతి	స్పైస్‌జెట్	సా:18.55గంటలు
18.తిరుపతి-హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి 19.15గంటలు
19. హైదరాబాద్-తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి20.05 గంటలు
20 తిరుపతి-హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి20.25గంటలు

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 29,860
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,759
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 41,100
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.90

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
81	91	130	144

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
3248 42/2264 20°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ

ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో

ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5




స్టార్ మూవీస్

ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్

ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా

ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2



వేతన పోరాటం



తీర్మానంపై సంతకాలు చేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులు



చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి

- 23 నుంచి రిలే, సెప్టెంబర్ 5 నుంచి ఆమరణ దీక్షలు
- జిల్లా ఆస్పత్రిలో కాంట్రాక్టు కార్మికుల తీర్మానం
- పట్టించుకోని ఆసుపత్రి, అపోలో సిబ్బంది

చిత్తూరు అర్బన్:

చిత్తూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని శుభ్రంగా ఉంచడానికి నిత్యం పాటు పడుతున్న కార్మికులు కన్నెర్ర చేస్తున్నారు. నెలల తరబడిగా ఊడిగం చేయించుకుంటున్న అధికారులు ఒక్క రూపాయి కూడా వేతనం చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు.. అపోలో యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ ఈనెల 23 నుంచి రిలే దీక్షలు, వచ్చేనెల 5 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేయనున్నట్లు ఆదివారం జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో తీర్మానం చేశారు.

కార్మికుల పరిస్థితి ఇదీ..

ప్రభుత్వ ఆసుపత్రిలో 70 మంది కార్మికులు కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేస్తున్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీగార్డులు ఉన్నారు. గతంలో ఆల్ సర్వీసెస్ అనే అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ కింద పనిచేసిన కార్మికులకు ఈ ఏడాది జూన్‌తో కాంట్రాక్టు పూర్తవడంతో నిర్వాహకులు వెళ్లిపోయారు. అప్పటికే మార్చి నుంచి జూన్ వరకు కార్మికులకు వేతనాలు అందలేదు. జూలై నెలలో ఎవరూ టెండరు తీసుకోకున్నా స్వచ్ఛందంగా విధులు నిర్వర్తించారు. గతనెల విజయవాడలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని 63 ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వర్తించడానికి టెండర్లు పిలిచి పనులు అప్పగించిన ప్రభుత్వం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని మరచిపోయింది. ఇదేమిటని అడిగితే ఆసుపత్రిని అపోలోకు 33 ఏళ్లపాటు లీజుకు ఇవ్వడంతో పారిశుద్ధ్య పనులు సైతం వారే చూసుకోవాలని చెప్పి చేతులు దులుపుకున్నారు. జూలై, ఆగస్టు నెలలకు కార్మికులు పనులు చేస్తున్న అటు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు, అపోలో యాజమ్యాం ఎలాంటి వేతనాలు చెల్లించలేదు. గత ఆర్నెళ్లుగా పనులు చేయించుకుంటూ తమ కష్టానికి ఎలాంటి వేతనాలు ఇవ్వకపోవడంపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తీర్మానం ఇలా..


ఆసుపత్రి అధికారుల తీరు, అపోలో యాజమాన్యం చోద్యాన్ని నిరసిస్తూ ఈనెల 23 నుంచి ఆసుపత్రి ఎదుట 70 మందితో రిలే నిరాహార దీక్షలకు దిగనున్నట్లు కార్మికులు పేర్కొన్నారు. సెప్టెంబరు 4 వరకు రిలే దీక్షలు కొనసాగుతున్నాయన్నారు. అప్పటికీ అధికారులు స్పందించకుండా తమ ప్రాణాలను సైతం లెక్కచేయబోమన్నారు. వచ్చే నెల 5 నుంచి కాంట్రాక్టు కార్మికులంతా ఆసుపత్రి ఎదుట ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. దీనిపై అధికారులు వీలైనంత త్వరలో సానుకూలంగా స్పందించాలని కార్మికులు కోరుతున్నారు.

తాకితే షాకే..!

- పెచ్చులూడిన విద్యుత్ స్తంభాలు
- భయాందోళనలో రైతులు



చిత్తపారలో.. విద్యుత్ తీగలకు కట్టిన కట్టెలు, రాళ్లు



పెరుమాళ్లకుప్పంలో.. విద్యుత్‌స్తంభం



బొమ్మసముద్రంలో.. ట్రాన్స్‌ఫార్మర్

మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు పెచ్చులూడి ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రమావశాత్తూ ఎవరైనా వీటిని తాకితే షాక్ కొడుతున్నాయి. మండలంలోని పెరుమాళ్లకుప్పం, బొమ్మసముద్రం రోడ్డు, నంగమంగళం, చిత్తపార ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు కమ్మీలు తేలి ఉన్నాయి. పెరుమాళ్ల కుప్పం గ్రామంలోని వీధిలో పూర్తిగా దెబ్బతిని కూలేస్థితికి చేరుకున్నాయి. పలువురు రైతులకు చెందిన పంటపొలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పనులు చేస్తూ విద్యుదాఘాతానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. – గుడిపాల

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు

చిత్తూరు రూరల్: వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక పీవీకేఎన్ కళాశాలలో వారు ఆదివారం ఈ సమావేశాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా శివాజీరావ్‌ను, ఉపాధ్యక్షులుగా ఓంశక్తి శంకర్‌బాబు, బాలాజీలను, కార్యదర్శిగా వీ.కే విశ్వనాథం, సంయుక్త కార్యదర్శులుగా ఉదయగిరి, మురళీధర్ రెడ్డిని, కోశాధికారిగా శివశంకర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు 40 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేసినట్లు వారు వెల్లడించారు.

కళాకారులను ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి

చిత్తూరు రూరల్: నాటక కళాకారులను ప్రోత్సహించాల్సి అవసరం ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, మేయర్ కఠారి హేమలత అన్నారు. స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం వరసిద్ధి వినాయక నాట్య కళాకారుల సంఘ ఆరవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి నాటకాలకు ఒకప్పుడు మంచి ఆదరణ ఉండేదన్నారు. కాలం మారడం.. అందుకు తగ్గట్టు టెక్నాలజీ పెరగడంతో నాటక రంగం కనుమరుగైందన్నారు. వాటిని బతికించేందుకు కొంత మంది కళాకారులు మన జిల్లాలో ఇప్పటికి ఉన్నారన్నారు. అనంతరం పుస్తకావిష్కరణ చేసి పలువురు కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



ప్రతిజ్ఞ చేస్తున్న యువతీ, యువకులు

చిత్తూరు రూరల్: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను స్థానిక నెహ్రూ యువజన కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి రాజీవ్‌గాంధీ బాటలు వేశారని తెలిపారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. యువజన కేంద్రం నిర్వాహకులు బాబురెడ్డి, నిర్మల, శేషాద్రి, హరినాయుడు, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ రథం నిర్మాణానికి లక్ష విరాళం



ఆలయ అధికారి చిట్టిబాబుకు డీడీ అందజేస్తున్న దాత

కాణిపాకం: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి స్వర్ణ రథం నిర్మాణానికి ఆదివారం ఓ భక్తుడు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. బెంగళూరుకు చెందిన శేఖర్ రూ. 1,00,500 విరాళ డీడీని ఆలయ అధికారి చిట్టిబాబుకు అందజేశారు. దాతకు ఆలయ మర్యాదల ప్రకారం స్వామి దర్శనం కల్పించారు. మూషిక మండపంలో వేదపండితుల ఆశీర్వాదాల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశా రు.

రేపు పుత్తూరులో జాబ్‌మేళా

పుత్తూరు రూరల్: సత్యవేడు శ్రీసిటీ పరిధిలో ఉన్న స్మార్ట్ మొబైల్ కంపెనీలో అసెంబ్లర్ ఉద్యోగాలకు మంగళవారం పుత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెలుగు ఏపీఎం మునెయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ పాస్ లేదా ఫెయిల్, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన అమ్మాయిలు ఈ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. 18 నుంచి 27 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. నెలకు సుమారు రూ. 9000 వేతనం లభిస్తుందని, పీఎఫ్ సౌకర్యం, ఫ్యాక్టరీలో భోజన సదుపాయం, రవాణా సదుపాయం ఉందని వివరించారు. రోజుకు మూడు షిఫ్టులు ఉంటాయని ఆయన చెప్పారు. సుమారు 300 ఖాళీలు ఉన్నాయని ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలతో ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు పుత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలోని వెలుగు కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08572 242425, 90000 17644, 99634 76019, 87909 02311, 87909 02307 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రేపు ఎంసెట్ తుది విడత కౌన్సెలింగ్

తిరుపతి సిటీ: ఏపీ ఎంసెట్ 2017 బైపీసీ స్ట్రీమ్ అభ్యర్థులకు మంగళవారం రెండు రోజులపాటు తుది విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్వీయూ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సెంటర్ క్యాంప్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఒకటి నుంచి చివరి ర్యాంక్ ద్వారా ఈ కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చునన్నారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారు కూడా కౌన్సెలింగ్‌కు హాజరై తమకు కేటాయించిన కళాశాలను మార్చుకునే వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు.

పవిత్రోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

- 3 రోజులపాటు ఆర్జిత సేవలు రద్దు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తిరుపతి జేఈఓ పోలా భాస్కర్ తదితరులు

తిరుపతి అర్బన్: తిరుచానూరులోని శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న పవిత్రోత్సవాల పోస్టర్లను తిరుపతి జేఈఓ పోలా భాస్కర్ శనివారం రాత్రి ఆవిష్కరించారు. ఈ మేరకు టీటీడీ పరిపాలనా భవనంలో టీటీడీ లా ఆఫీసర్ ఎంవీ రమణనాయుడు, అమ్మవారి ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ మునిరత్నం రెడ్డిలతో కలసి విలేకరులతో మాట్లాడారు. ఆలయంలో సంవత్సరం పొడవునా పలు క్రతువుల్లో తెలిసీ తెలియక జరిగిన దోషాల నివారణకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఇందులో భాగంగా ఏటా మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో పాల్గొనదలచిన గృహస్తులు టికెట్‌కు రూ.750 చెల్లిస్తే మూడు రోజుల పాటు ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. ఇందులో పాల్గొన్న భక్తులకు 2 లడ్డూ ప్రసాదాలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని పలు ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు.

పొంతన కుదరడం లేదు

- బడి బయట పిల్లల గుర్తింపులో తేడాలు
- స్థూల, నికర ప్రవేశాల మధ్య వ్యత్యాసం
- ప్రత్యేక సర్వే చేపడుతున్న సర్వశిక్ష అభియాన్



సర్వేను పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ బృందం

బడి ఈడు వయస్సు కలిగిన ఆరేళ్ల నుంచి 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసినా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. ఇప్పటికీ పదుల సంఖ్యలో పిల్లలు బడి బయటే ఉన్నారని విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి.

మదనపల్లె సిటీ: బడిఈడు పిల్లలంతా పాఠశాలలోనే ఉండేలా ఏటా బడి పిలుస్తోంది, అమ్మ ఒడి – ప్రభుత్వ బడి, మళ్లీ బడికి లాంటి కార్యక్రమాలను విద్యాశాఖ, సర్వశిక్ష అభియాన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. అయినప్పటికీ జిల్లాలో బడి బయట పిల్లల సంఖ్య వందల్లో ఉన్నట్లు విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ప్రజాసాధికార సర్వే గణాంకాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. జిల్లాలో 57 వేల మంది పిల్లలు బడి బయటే ఉన్నట్లు నివేదికలు చూపుతున్నాయి. దీంతో సర్వశిక్ష అభియాన్ విద్యార్థి గణన పేరుతో 15 రోజులుగా ఊరూరా, ఇంటింటికీ సిబ్బందిని పంపి బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపడుతోంది.

పక్షం రోజుల ప్రత్యేక కార్యక్రమం..

విద్యార్థి గణన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పక్షం రోజుల పాటు ప్రత్యేకంగా చేపడుతున్నారు. ఆధార్ అనుసంధానం చేయని విద్యార్థులను గుర్తించి నమోదు చేయిస్తున్నారు. గుర్తింపులేని పాఠశాలల్లో చదివే విద్యార్థులను గుర్తించి, వారిని ప్రభుత్వ గుర్తింపు గల పాఠశాలల్లో చేర్పించేలా ప్రణాళికలు రూపొందించారు. బోధన కుంటుపడుతుందనే భావనతో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను తప్పించారు. కేవలం సర్వశిక్ష అభియాన్‌కే పరిమితం చేశారు. ప్రాజెక్టు అధికారి నుంచి క్లస్టర్ రిసోర్సుపర్సన్ల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలో సర్వశిక్ష అభియాన్ సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ అధికారులు, డివిజనల్ లెవల్ మానిటరింగ్ టీమ్ సభ్యులు, క్లస్టర్‌రిసోర్సు పర్సన్లు, పరిమితకాలపు విద్యాబోధకులు, సహిత విద్య కో–ఆర్డినేటర్లు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు విద్యార్థి గణనలో పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి విద్యార్థులను గుర్తించి వారి ఆధార్ నంబర్లు యూడైస్‌తో అనుసంధానం చేస్తూ ఏపీ జీఈఆర్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. హౌస్ సర్వేలో చూపిన బడిబయట విద్యార్థుల సంఖ్యకు, విద్యాశాఖ డైస్ ప్రకారం చూపే బడిబయట పిల్లల సంఖ్యకు భారీ వ్యత్యాసం కన్పిస్తోంది. సర్వే సమయంలో గణకులకు రోజువారీ సర్వేకు లక్ష్యాలను నిర్దేశించడంతో వారు ఇష్టారాజ్యంగా వివరాలను నమోదు చేసేశారని విద్యాశాఖ చెబుతోంది. చదువుతున్న విద్యా సంస్థ, డైస్ కోడ్ నమోదు వంటి ఆప్షన్ ఇవ్వకపోవడం కూడా తప్పుగా నమోదవ్వడానికి కారణమని సర్వశిక్ష అభియాన్ అధికారులు అంటున్నారు. ఇందులో విద్యాశాఖతో పాటు ఉపాధ్యాయుల తప్పిదం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గత విద్యా సంవత్సరంలోనే విద్యార్థికి ఆధార్ తప్పనిసరి చేశారు. అంతకుముందు ఉపాధ్యాయులు చెప్పిందే లెక్క. ఇదే అదునుగా కొన్ని పాఠశాలల్లో పోస్టులు పోతాయని లేని విద్యార్థులను ఉన్నట్లుగా దస్త్రాల్లో చూపారు. ఆధార్ అనుసంధానంతో ఇలాంటి అక్రమాలన్నీ బయటపడుతున్నాయి. ప్రజాసాధికార సర్వేతో మరిన్ని లోపాలు బయటపడినట్లు సంబంధిత అధికారులే చెబుతున్నారు. ఏదీ ఏమైనా సర్వేలో చూపిన విద్యార్థుల స్థితిగతులను తెలపాల్సిన బాధ్యత ఇప్పుడు విద్యాశాఖపై ఉంది. దీనికోసం సర్వశిక్ష అభియాన్ ప్రత్యేక దృష్టి సారించింది.



పక్కాగా సర్వే చేస్తున్నాం..

విద్యార్థి గణన కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నాం. డివిజన్, మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు ఇచ్చాం. ఈ కార్యక్రమం అమలు తీరును పీఓతో పాటు సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులందరూ పర్యవేక్షిస్తున్నారు. ప్రతి విద్యార్థి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయించి బడిబయట విద్యార్థుల లెక్కను తేలుస్తాం. ఇప్పటి వరకు 45 వేల మంది విద్యార్థుల వివరాలను సేకరించాం. మిగిలిన 12 వేల మంది పిల్లల వివరాలను సేకరిస్తున్నాం.

–కె.శామ్యూల్, జిల్లా ప్రాజెక్టు అధికారి, సర్వశిక్ష అభియాన్

అంతర్జాతీయ వేదికపై చిత్తూరు కీర్తి

- ప్రపంచ పోలీస్ క్రీడల్లో రాణించిన రామ్‌కుమార్‌కు ఘన స్వాగతం, సన్మానం



రామ్‌కుమార్‌ను అభినందిస్తున్న ఏఎస్పీ రాధిక, చిత్తూరు సబ్‌డివిజన్ పోలీసులు

చిత్తూరు అర్బన్: అమెరికాలో మన జాతీయ పతాకాన్ని రెపరెపలాడించిన డీఎస్పీ ఎన్‌టీవీ.రామ్‌కుమార్‌కు చిత్తూరులో ఘనస్వాగతం లభించింది. ఈనెల 8వ తేదీ నుంచి 13 వరకు లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ప్రపంచ పోలీస్, అగ్నిమాపక ఉద్యోగుల స్పోర్ట్స్‌మీట్‌లో టెన్నిస్ విభాగం నుంచి చిత్తూరు స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న రామ్‌కుమార్, చండీఘర్‌కు చెందిన ఎస్పీ ఆశిష్‌కుమార్ డబుల్స్‌లో స్వర్ణం సాధించారు. శనివారం రాత్రి అమెరికా నుంచి చెన్నైకు చేరుకున్న రామ్‌కుమార్ ఆదివారం చిత్తూరుకి వచ్చారు. దీంతో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో రామ్‌కుమార్‌కు స్థానిక రెడ్డిగుంట నుంచి పోలీస్ పెరేడ్ మైదానం వరకు పోలీసు అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు ఊరేగింపు నిర్వహించి ఘనస్వాగతం పలికారు. అనంతరం పోలీసు మైదానంలో ఏర్పాటు సమావేశంలో ఏఎస్పీ రాధిక మాట్లాడుతూ దేశం తరఫున రామ్‌కుమార్ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడమేకాకుండా విజేతగా తిరిగిరావడం గర్వకారణంగా ఉందన్నారు. ఎస్పీ ఎన్నికల విధుల్లో ఉన్నారని, 27న రామ్‌కుమార్‌కు చిత్తూరులో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనసన్మానం నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. డీఎస్పీ రామ్‌కుమార్ మాట్లాడుతూ తాను పదేళ్ల వయస్సులో చిత్తూరు నగరంలో టెన్నిస్ ప్రారంభించి ఇప్పుడు ప్రపంచస్థాయి వేదికపై విజేతగా నిలవడం వెనుక తన తండ్రి శ్రీరాములునాయుడు పట్టుదల, కృషి ఉందన్నారు. తనను స్పాన్సర్ చేసిన శ్రీసిటీ యాజమాన్యం, ప్రోత్సహించిన ఎస్పీలు ఘట్టంనేని శ్రీనివాస్, రాజశేఖర్‌బాబులను మరువలేనన్నారు. అనంతరం ఏఎస్పీ రాధికతో పాటు చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు, ఏఆర్ డీఎస్పీ దేవదాసు, సీఐలు విజయకుమార్, ఆదినారాయణ, వెంకటప్పలతో పాటు పోలీసు సంక్షేమ సంఘ నాయకులు చలపతి, పరంధామనాయుడు పలువురు క్రీడాకారులు, విద్యాసంస్థల నిర్వాహకులు తదితరులు గజమాలలతో రామ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రామ్‌కుమార్ తండ్రి శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఎస్పీ

చిత్తూరు (అర్బన్): జిల్లాలోని ప్రజలు వారి సమస్యలను ఫోన్ ద్వారా ఎస్పీ దృష్టికి తీసుకురావడానికి సోమవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తామని చిత్తూరు ఏఎస్పీ రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు వారి సమస్యలను ఫోన్ 08572–234000 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఫోన్‌ద్వారా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీసు గ్రీవెన్స్...

అలాగే శాంతి భద్రతలకు సంబంధించి ఫిర్యాదులు, సూచనలు ప్రజల నుంచి స్వీకరించడానికి సోమవారం ప్రత్యేక పోలీసు గ్రీవెన్స్‌డే జరుగుతుంది. చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు జరిగే గ్రీవెన్స్‌లో జిల్లావాసులు వారి సమస్యలను పోలీసు అధికారుల దష్టికి తీసుకెళ్లవచ్చు.

పోలీసులకు..

ఇక పోలీసుల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు 'డయల్ యువర్ ఆఫీసర్'ను నిర్వహిస్తారు. ఇందులో పోలీసులు వారికున్న శాఖాపరమైన ఇబ్బందులు, పరిపాలన సమస్యలను 08572–240443 నంబరుకు ఫోన్ చేసి చెప్పవచ్చు.



మదనపల్లె రైల్వే లైన్

- జాయింట్ వెంచర్‌లో రైలుమార్గానికి కదలిక
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం
- నాలుగు దశల్లో రైలుమార్గం నిర్మాణం

ఆర్‌ఐడీసీలోకి కడప-బెంగళూరు రైలుమార్గం

ఎన్నో ఏళ్లుగా జిల్లా వాసుల కలగా మిగిలిన కడప-వయా మదనపల్లె - బెంగళూరు రైలుమార్గంలో మలిదశ పనులు మొదలయ్యాయి. ఆర్‌ఐడీసీలోకి ఆ మార్గాన్ని తీసుకోవడంతో కాస్తంత ఊరట లభించినట్లైంది. త్వరగా ఆ మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వేశాఖ, రాష్ట్రప్రభుత్వం సంయుక్తంగా అడుగులు వేస్తున్నాయి.

మదనపల్లె సిటీ : కడప- బెంగళూరు మధ్య రైలు మార్గం నిర్మాణానికి 2010 సెప్టెంబర్‌లో అప్పటి రైల్వేశాఖ మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారు. ఇది దివంగత సీఎం వైఎస్సార్ మానసపుత్రిక, ఈ రైలుమార్గానికి 2008–09 బడ్జెట్‌లో ఆమోదం లభించింది. రూ.1,000 కోట్ల అంచనా వ్యయంతో రైలుమార్గం నిర్మాణ పనులు మొదలయ్యాయి. 258 కిలోమీటర్ల మేర రైలుమార్గం నిర్మాణానికి 1,531 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. మొత్తం ఐదేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఆ లక్ష్యం 15 ఏళ్లు దాటిపోయేటట్లు కనిపిస్తోంది. భూసేకరణకు రూ.199.2 కోట్లు కేటాయించారు. కాగా రైల్వేలైన్ నిర్మాణానికి 2016–17లో రూ.58 కోట్లు, 2017–18లో రూ.240 కోట్లను కేటాయించారు. మొదటి దశలో భాగంగా ఇప్పటికే పెండ్లిమర్రి వరకు లైను సిద్ధం చేసి డెమో రైలును నడిపిస్తున్నారు. మొత్తం నాలుగు దశల్లో కడప–బెంగళూరు రైలుమార్గం చేపట్టాలని రైల్వేశాఖ నిర్ణయించుకుంది.

రూ.100 కోట్ల వ్యయంతో ఆర్‌ఐడీసీ..

రైల్ నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో రైల్వే ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు, సమగ్ర నివేదికలు రూపొందిస్తున్నాయి. ఇందులో భాగంగా నూతనంగా రూ.వందకోట్ల వ్యయంతో రైల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటైంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది.

నిర్మాణ దశలు ఇలా...

మొదటి దశలో రూ.153 కోట్లు కేటాయింపులు జరిగాయి. భూసేకరణకు సంబంధించి రూ.89 కోట్లలో రూ.20 కోట్లను రైల్వేశాఖ వ్యయం చేసింది. ఈ దశలో 21.8 కిలోమీటర్ల వరకు లైన్ నిర్మాణం చేపట్టారు. కడప నుంచి గంగనపల్లె, పెండ్లిమర్రి వరకు పట్టాలు వేశారు. 311.84 ఎకరాల భూమిని సేకరించారు. 54 చిన్నబ్రిడ్జిలు, ఆరు పెద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. రూ.199.2 కోట్లు నిర్మాణం కోసం వ్యయం చేశారు. **రెండవదశలో** పెండ్లిమర్రి–రాయచోటి, రాయచోటి – వాల్మీకిపురం లైన్ చేపట్టనున్నారు. **మూడవ దశలో** మదనపల్లెరోడ్డు – మదగట్ట(ఆంధ్రప్రదేశ్ సరిహద్దు), మదగట్ట–ముళబాగల్ (కర్ణాటక రాష్ట్ర సరిహద్దు) లైను పూర్తి చేయాలనుకుంటున్నారు. **నాలుగవ దశలో** ముళబాగల్– కోలార్ మధ్య నిర్మాణం చేపట్టేలా కడప–బెంగళూరు రైల్వేలైన్ రూపకల్పన జరిగింది.

ఉషారాణికి వాగ్గేయరత్న అవార్డుతో సత్కారం



ఉషారాణిని సత్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, నగర మేయర్ హేమలత

భాకరాపేట : ఎర్రావారిపాళెం మండలం కొటకాడపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్రం ఉపాధ్యాయిని ధనాశి ఉషారాణిని వాగ్గేయ రత్న అవార్డుతో సత్కరించారు. శ్రీ వరసిద్ధి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ భవనంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిర్వాణి చేతుల మీదుగా అవార్డు ప్రదానం జరిగింది. గీర్వాణి మాట్లాడుతూ, రచయిత్రిగా, గాయిని, సామాజిక సేవకురాలిగా ఉషారాణి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో నగర మేయర్ కఠారి హేమలత, సంస్థ అధ్యక్షుడు మొగిలయ్యశెట్టి, రచయితల సంఘం ఉపాధ్యక్షుడు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గం



నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తున్న కార్యదర్శి ఇస్మాయిల్

మదనపల్లె రూరల్ : కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా చిత్తూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మదనపల్లెలోని కరాటే క్లబ్‌లో ఆదివారం కరాటే క్లబ్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కరాటే క్లబ్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, కోచ్‌గా ఖాదర్‌బాషా, జాయింట్ సెక్రటరీగా సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పరంజ్యోతి, సహ ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, కోశాధికారిగా సురేష్, ఉప కోశాధికారిగా సోమశేఖర్, అసోసియేట్ మేనేజర్‌గా కేశవ, టీం మేనేజర్‌గా అహ్మదుల్లా, కన్వీనర్‌గా దివాకర్, కో–కన్వీనర్‌గా పట్టాభి, స్టీరింగ్ కమిటీ అడ్వైజర్‌గా సుకుమార్, స్టీరింగ్ కమిటీ మెంబర్లుగా షాహిమ్, నరేష్, అమర్, శివయ్య, సలామత్, హరి, అలీ, ఖాజా, మధుబాబు, ప్రవీణ్ ఎన్నికయ్యా రు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కార్యదర్శి ఇస్మాయిల్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలో మంచి కరాటే వీరులను తయారు చేసి, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలను సాధించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. 2020లో జరిగే ఒలింపిక్స్‌లో పతకాల సాధన లక్ష్యంగా ఇప్పటి నుంచే కృషిచేయాలని సూచించారు.

మాజీ సైనికులకు ప్రశంసలు

తిరుపతి సిటీ: ఎస్వీయూ స్టేడియంలో ఈనెల 15న జరిగిన స్వాతం త్ర్య వేడుకల సందర్భంగా నిర్వహించిన కవాతులో చక్కటి ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించిన మాజీ సైనిక్ ఉద్యోగులను తిరుపతి ఎన్‌సీసీ గ్రూప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ తపా ప్రశంసించారు. ఆదివా రం యూత్ హాస్టల్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య దినోత్సవ కవాతులో పాల్గొన్న మాజీ సైనికులను అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శి మనోహర్‌రెడ్డి, ఎంఆర్.రెడ్డి, ఆనంద్ రెడ్డి, శ్రీరాములు, శాఖమూరి గోపాల్, ఎస్‌కె.బాషా, పి.మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, పాపిరెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలుపెరగని పోరాటం

- సెప్టెంబర్ 1న సీఎంకు లక్ష వినతిపత్రాలు
- ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి


పీలేరు : ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు పట్టణంలోని మెయిన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టీయూ సమావేశం నిర్వహించారు. సమావేవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లంతా ఒకే వేదికపైకి రావాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు కోసం సెప్టెంబర్ ఒకటిన లక్ష వినతి పత్రాలను సీఎంకు పంపనున్నట్లు చెప్పారు. సుదీర్ఘ పోరాటం తరువాత సాధించుకున్న ఉమ్మడి సర్వీస్ రూల్స్ మరో నెల రోజుల్లో వస్తాయని తెలిపారు. భవిష్యత్‌లో జేఎల్ పోస్టుల భర్తీలో 40 శాతం ఉపాధ్యాయులకు అవకాశం లభి స్తుందని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఇన్‌చార్జి డీఈఓలు ఉన్న జిల్లాలకు రెగ్యులర్ డీఈఓల నియామకం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాకు ఇద్దరు డీఈఓలు, మండలానికి ఇద్దరు ఎంఈఓలు, ఇతర అధికారుల నియామకం కోసం ప్రభుత్వంతో చర్చిస్తున్నామని వెల్లడించారు. స్టాఫ్ ప్యాటర్న్ ప్రకారం అదనంగా 300 హెచ్‌ఎంల పోస్టులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రయివేట్, కార్పొరేట్ శక్తులు విజృంభిస్తున్నాయని, వాస్తవాలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి రమేష్, ఉపాధ్యాయ వాణి సభ్యులు వి.రామచంద్ర, డాక్టర్ జనార్దన్‌రెడ్డి, జి.మహేశ్వర్‌రెడ్డి, రహమత్‌బాషా, మల్లికార్జునరెడ్డి, యూనియన్ నాయకులు లక్ష్మణ్‌రెడ్డి, లోకనాథరెడ్డి, డి.జనార్దన్ రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇల్లు కాలిపోయి.. వ్యధతో వృద్ధురాలి మృతి



మృతి చెందిన బోజలీబాయ్

కలకడ : అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి వ్యధతో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం కలకడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని ఎనుగొండపాళెం పంచాయతీ దిగువతాండాకు చెందిన బుక్కే బోజలీ బాయ్(66) తన ఇద్దరు కుమారులు మరణించగా, మనవడు మహేష్‌తో కలిసి పూరిగుడిసె ఉండేది. గత నెల 14వ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఆమె పూరిగుడిసెకు కాలిపోయింది. రెవెన్యూ అధికారులు పరిశీలించి, ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. అయితే ఆమేరకు ఆమెకు సహాయం అందకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. ఈ క్రమంలో అనారోగ్యం బారిన పడి ఆదివారం మృతిచెందింది.



- నాలుగు నెలల్లో 18 మంది మృతి
- జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల ప్రాంతాలను గుర్తించిన రోడ్డు సేఫ్టీ అధికారులు

402 మృత్యు రహదారులు

Danger Zones



జిల్లా వ్యాప్తంగా 14 మార్గాల్లో 402 ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు రోడ్డు సేఫ్టీ అధికారులు గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నుంచి జూలై చివరి వరకు జరిగిన 33 రోడ్డు ప్రమాదాల్లో 18 మంది మృత్యువాత పడ్డారు. 16 మంది గాయాలపాలయ్యారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా రహదారుల్లో రోడ్డు సేఫ్టీ బృందాలు పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికలను తయారు చేశారు.

తిరుపతి సిటీ : రహదారి ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలకు రోడ్డు సేఫ్టీ బృందాలు నడుం బిగించాయి. జిల్లాలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకునే ప్రదేశాలను గుర్తించాయి. గత ఏడాది 65 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆ ప్రమాదాల్లో 26 మంది మృతి చెందా రు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై చివరి వరకు 33 రోడ్డు ప్రమాదాల్లో 18 మంది మృత్యువాత



పడ్డారు. 16 మంది గాయాలపాలయ్యారు. తిరుపతి–మదనపల్లె రోడ్డులో భాకరాపేట ఘాట్ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నట్లు రోడ్డు సేఫ్టీ బృందాలు గుర్తించాయి. అలాగే పీలేరు–మదనపల్లె మార్గమధ్యంలో ఎక్కువ మలుపులు ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చిత్తూరు–బెంగళూరు జాతీయ రహదారుల్లో మొగిలిఘాట్ రోడ్డులోను తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే తిరుపతి – తిరుమల ఘాట్ రోడ్డులలో సుమారు 25 మలుపుల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. పీలేరు–చిత్తూరు, పీలేరు –తిరుపతి, పీలేరు –రాయచోటి రోడ్డు మార్గాలలో 18 చోట్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు గుర్తించారు. కుప్పం డిపో పరిధిలోని పలు రహదారుల్లో 30 చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. మదనపల్లె –కదిరి, మదనపల్లె – చిత్తూరు, మదనపల్లె–పీలేరు, మదనపల్లె–గాలివీడు, మదనపల్లె–కడప రోడ్డు మార్గాలలో 50 ప్రాంతాలలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్టు గుర్తించారు.

ప్రమాదాలకు కారణం

జిల్లా వ్యాప్తంగా రహదారుల్లో నిబంధనలను అతిక్రమించి స్పీడ్‌బ్రేకర్లు వేయడం, రోడ్లు గుంతల మయంగా మారడం, ప్రమాదకరమైన మలుపులు ఉన్న మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రహదారులకు అడ్డంగా చెట్లు ఉండడం, ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు గుర్తించారు. ఈ నివేదికను పరిశీలించి రోడ్డు సేఫ్టీ జిల్లా కమిటీలోని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులతో కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలను తీసుకోనున్నారు.



పడితే బతుకు

జిల్లాలో శిథిల భవనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రమాదాలు జరిగిన సమయంలో పురాతన భవనాలను కూల్చివేస్తామంటూ అధికారులు హడావుడి చేస్తూ ఆతర్వాత పట్టించుకోవడం లేదు. నాలుగైదు దశాబ్దాల కిందట నిర్మించిన ప్రభుత్వ కార్యాలయ భవనాలు, స్కూలు భవనాలు చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్నాయి. పెచ్చులూడి పడుతున్నాయి. భద్రతను ప్రశ్నిస్తున్నాయి. కార్యాలయాల్లో రికార్డులు భద్రపరచలేక, విధులు నిర్వహించలేక సిబ్బంది అవస్థలు వర్ణనాతీతం. వానొస్తే సర్దుకోవడానికే సిబ్బందికి సమయం సరిపోతోంది. పెచ్చులూడి పిల్లలపై పడుతున్న భవనాల దీనావస్థ పలు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొంది. ఈ భవనాలను కూల్చివేసి కొత్తవి నిర్మించాలని ఏళ్లుగా ప్రజలు చేస్తున్న విజ్ఞప్తులు వర్షపు నీటిలో కొట్టుకుపోతున్నాయి. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలపై ‘సాక్షి’ ఫోకస్..

Be Alert

ఎప్పుడేం జరుగుతుందో..



వందేళ్లనాటి వేలవేడు పాఠశాల

శ్రీకాళహస్తి రూరల్: మండలంలో పలుశాఖ ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని భవనాల్లో విధులు నిర్వహిస్తుండగా, మరికొన్ని భవనాలను నిరుపయోగంగా వదిలేశారు. చెర్లోపల్లె ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. తొండమనాడు, తొండమాన్‌పురం దళితకాలనీ, వేలవేడు తదితర ప్రభుత్వ పాఠశాలల భవనాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. చెర్లోపల్లె పాఠశాలలో స్లాబ్ పైకప్పు ఊడిపడిపోవడంతో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. వేలవేడు పాఠశాలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తొండమాన్‌పురం దళిత కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, చెర్లోపల్లె పశువైద్యశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి.

అధికారులూ.. చూడండిలా



ఇదీ తొండమాన్‌పురం అంగన్‌వాడీ కేంద్రం భవనం

నిలువునా చీలినా..



దుస్థితిలో చెర్లోపల్లె పశువైద్యశాల

తొట్టంబేడు మండలంలో... రామచంద్రాపురం, బీడీ... ప్రాథమిక పాఠశాలల భ... డు, పూడి ఉన్నత పా... దుస్థితికి చేరుకున్నాయి. ... నుంచి నీళ్లు కారుతుండ... పాఠశాలల ఆవరణలు ప... ఏర్పేడు మండలంలో ... శాలల భవనాలు దుస్థితికి... పలుసార్లు స్లాబ్ నుంచి ...

వర్షమొస్తే జలపాతమే..

ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహించే కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వ భవనాల పరిస్థితి తీరు దారుణంగా ఉంది. కుప్పంలో వందేళ్లు పూర్తి చేసుకున్న తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలోని సబ్ ట్రెజరీ, వీఆర్‌ఓల భవనం, సబ్ రిజిస్ట్రార్, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం కార్యాలయాలు జమీందార్ల పాలనలో నిర్మించినవి. పైకప్పు రాలిపోయి ఏ క్షణంలోనైనా కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షం వచ్చిన రోజు సిబ్బంది శుభ్రం చేయడానికే సమయం సరిపోతోంది. – **కుప్పం**




దెబ్బతిన్న తహసీల్దారు కార్యాలయం భవనం పైకప్పు



వర్షానికి నీరు చేరిన సబ్ ట్రెజరీ కార్యాలయం

చిత్తూరులో
కార్పొరేషన్ ప్రసూతి భవనం



...లు శిథిలం

కూలితే అంతే..

జిల్లా కేంద్రం చిత్తూరులో నగర పాలక సంస్థకు చెందిన ప్రసూతి భవనం శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం గర్భిణులు వైద్య పరీక్షల కోసం, కాన్పుల కోసం ఇక్కడకు వస్తుంటారు. చిన్నపాటి వర్షం పడినా భవనం మొత్తం ఉరుస్తోంది. ప్రమాదం ఏదైనా జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిసినా అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు – చిత్తూరు,అర్బన్



బీటలు వారిన ఎంపీడీవో కార్యాలయం

పలమనేరులోప్రభుత్వ కార్యాలయాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. తహశీల్దార్ కార్యాలయ భవనం బ్రిటీష్ కాలంలో నిర్మించింది. ఇందులోనే సబ్ ట్రెజరీ కార్యాలయం సైతం కొనసాగుతోంది. మూడున్నర దశాబ్దాల కిందట నిర్మించిన ఎంపీడీవో, ఏడీ కార్యాలయాల భవనాలు సైతం శిథిలావస్థకు చేరాయి. పైపెచ్చులు ఊడిపోయాయి. వర్షం కురిస్తే అధికారులెవరూ కార్యాలయాల్లో ఉండని పరిస్థితి నెలకొంది.


కూలేందుకు సిద్ధంగా
వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం

... చోడవరం, ...కాలనీ, తాటిపర్తి ...వనాలు, పిల్లమే ...శాల భవనాలు ...ర్షం కురిస్తే శ్లాబ్ ...ంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పలు ...ల్లంగా ఉంటుండడంతో వర్షాకాలం బురదమయంగా మారుతున్నాయి. ...ండారుపల్లె, మునగలపాలెం, పల్లం, పంగూరు, ఏర్పేడు ఉన్నత పాఠ... చేరుకున్నాయి. పెచ్చులూడిపడుతున్నాయి. గోడలు పగుళ్ల బారాయి. ...ళ్లలు రాలి పలువురు విద్యార్థులు గాయపడ్డారు.

–తొట్టంబేడు/ఏర్పేడు


పెచ్చులూడుతున్న బండారుపల్లె హైస్కూల్ భవనం

వానా..గాలీ ఫ్రీ

సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో పలుపాఠశాలల భవనాలు మరమ్మతులకు నోచుకోక చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్నాయి. సత్యవేడు మండలంలో.. గొల్లపాళెం, శిరుణం బూదూరు(తెలుగు) చమర్తికండ్రిగ, పుదుకుప్పం, దాసుకుప్పం, పీవిపురం, అల్లపుగుంట, కాళమనాయుడుపేట పాఠశాలల భవనాలు ఉరుస్తున్నాయి. వరదయ్యపాళెం మండలంలో నెల్లటూరు, తాగేలి పాఠశాలల భవనాలు ఉరుస్తున్నాయి. పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరి ఉరుస్తోంది. నారాయణవనం మండలంలో చిత్తూరు కండ్రిగ, తుంబూరు దళిత వాడ పాఠశాలలు శిథిలావస్థకు చేరి ఉరుస్తున్నాయి.

–సత్యవేడు


తాగేలిలో దెబ్బతిన్న పాఠశాల భవనం పైకప్పు



ఉరుస్తున్న పోలీసు స్టేషన్ భవనం

నిర్వహణ అధ్వానం

పీలేరులో మూడు దశాబ్దాల కిందట నిర్మించిన పంచాయతీ రాజ్ అతిథి గృహంతోపాటు ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ కార్యాలయ భవనాలు శిథిలా వస్థకు చేరుకున్నాయి. నిర్వహణ లోపంతో ప్రమాదానికి చేరువులో ఉన్నాయి. గుర్రంకొండ మండలంలో సంగసముద్రం, తరిగొండ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదాలకు నిలయంగా మారాయి. తరిగొండ జెడ్పీహైస్కూల్లో ఒగది మొత్తం దెబ్బతింది. భారీ వర్షం వస్తే భవనాలు కూలిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.


తరిగొండ హైస్కూల్ పైకప్పు


పీలేరు పంచాయతీరాజ్ కార్యాలయం

world elder's day

నేడు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం

Happy Elders Day

వృద్ధులకు అండగా..!



వారంతా కుటుంబం కోసం జీవితాన్ని ధారపోశారు. సమాజం కోసం సర్వశక్తులు ఒడ్డారు. దశాబ్దాల పరుగులో కొందరు అలసిపోయారు. నేడు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో అవిశ్రాంత సేవకులు, అయినవారి ప్రేమకు దూరమై, ఆశ్రమాలకు చేరువైన వృద్ధులకు ప్రభుత్వాలు కల్పించిన హక్కులు,చట్టాలు, పథకాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.. – మదనపల్లె సిటీ

తల్లిదండ్రుల పోషణను విస్మరిస్తే వారిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయి. వృద్ధులను పట్టించుకోకుంటే వారికి చట్టం అండగా ఉంటుంది. చట్టం పరిధిలో వారికున్న హక్కులివీ...

వేధింపుల నుంచి రక్షణ కోసం...

వృద్ధుల్లో 30 శాతానికిపైగా వేధింపులకు గురవుతున్నట్లుగా అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం పలు చట్టాలను రూపొందించింది. కుమారులు, కోడళ్లు, ఇతర బంధువుల దూషణలు, చిత్రహింసలతో ఇబ్బంది పడే వారి రక్షణ కోసం 'జాతీయ వయోశ్రీ యోజన' పేరిట నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. వృద్ధుల్లో అధికశాతం వైకల్యాలు, వ్యాధులతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నవారే ఉన్నారు. మలిదశలో ఆసరాగా నిలవాల్సిన పిల్లలు కన్నవారిని ఆశ్రమాలు, ఇతర చోట్ల చేరుస్తున్న సంఘటనలు కోకొల్లలు. దీంతో వృద్ధులకు ఒంటరితనం శాపంగా మారింది. సామాజిక భద్రత పథకాలు వారికి అంతగా ఉపయోగపడడం లేదు. వృద్ధుల సంరక్షణ కోసం 2007లో కేంద్రప్రభుత్వం 'తల్లిదండ్రులు,పెద్దల పోషణ, సంక్షేమ చట్టం' తీసుకొచ్చింది. అమలు చేయడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడి ఉంది.

ప్రభుత్వ రక్షణ..

1999 జనవరి 13న జాతీయ వృద్ధుల పాలసీని ప్రభుత్వం ఆమోదించింది. సంక్షేమ చర్యలను వేగవంతం చేయడానికి వృద్ధులకు ప్రయోజనం కలిగించడంలో సాధికారత కల్పించడానికి చర్యలు తీసుకుంది.

అసంఘటిత రంగంలో పనిచేసే వారి భద్రతకు పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేసింది.

ప్రతి 3–4 జిల్లాలకు వృద్ధులకు గృహాలు, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు. నగరాల లోపల, నగరాల మధ్య ప్రయాణానికి బస్సులు, రైలులో 30 శాతం ప్రయాణ చార్జీల తగ్గింపు, పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ తదితరాలు తక్షణ సెటిల్‌మెంట్

ఫించన్లు

ప్రభుత్వం 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ఫించన్ కింద ప్రతి నెలా రూ.1000 అందిస్తుంది.



ఐడీ కార్డులు

ప్రతి సీనియర్ సిటిజన్‌కు కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఐడీ కార్డులు ఇస్తున్నారు. ఈ ఐడీ కార్డు ఆధారంగా వృద్ధులు ప్రభుత్వ రాయితీలు పొందవచ్చు.

బీమా..ధీమా

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వృద్ధుల కోసం అనేక పథకాలు అందిస్తోంది. జీవనధార యోజన, సీనియర్ సిటిజన్ యూనిట్ యోజన, మెడికల్ ఇన్సూరెన్స్ పథకాలు ఉన్నాయి.

అన్నపూర్ణ యోజన

మాజీ ప్రధాని వాజ్‌పాయ్ వృద్ధుల ప్రయోజనం కోసం అన్నపూర్ణ యోజన అనే పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో ఉన్నవారికి ప్రతి నెల పది కిలోల బియ్యాన్ని అందిస్తారు.

ఆరోగ్య భద్రత పథకం

ఆరోగ్యభద్రత కింద వృద్ధులకు ఈఎస్ఐ ఆస్పత్రిలో ఉచిత చికిత్స అందిస్తారు. 65 ఏళ్ల దాటిన వారు ఈఎస్ఐ గుర్తింపు పొందిన ఆస్పత్రుల్లో అన్ని రకాల రుగ్మతలకు ఉచితంగా చికిత్స పొందవచ్చు. ఇంకా పలు పథకాలు ఉన్నాయి.

22న పూతలపట్టులో సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

చిత్తూరు అర్బన్: పూతలపట్టులో జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న సబ్ జూనియర్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధ్యక్ష, కార్యనిర్వాహక కార్యదర్శులు షణ్ముగం, కె.కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జెడ్పీ హైస్కూల్‌లో జరిగే పోటీలకు 2001 జనవరి ఒకటి తర్వాత జన్మించిన విద్యార్థులు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని పేర్కొన్నారు. వివరాలకు 9440757900కు సంప్రదించాలని తెలిపారు.

23న వాహనాల వేలం

పీలేరు: సారా తరలిస్తూ పట్టుబడిన వాహనాలను ఈనెల 23వ తేదీన చిత్తూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు పీలేరు ఎక్సైజ్ సీఐ మురళీకిషోర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు చెప్పారు. వేలంలో పాల్గొనే వారు మరిన్ని వివరాలకు పీలేరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్‌లో సీఐని గాని, 9440902539కు గాని సంప్రదించాలని కోరారు.

ఆలయాల్లో భక్తుల రద్దీ


కాణిపాకం: క్యూలో వేచి ఉన్న భక్తులు


శ్రీకాళహస్తి : రాహుకేతు పూజల కోసం పడిగాపులు కాస్తున్న భక్తులు

కాణిపాకం:

శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువైంది. దూరప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వంద, యాభై, పది రూపాయల టికెట్ల క్యూలన్నీ భక్తుల రద్దీతో నిండాయి. భక్తులందరూ శీఘ్రదర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో..

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో ఆలయం కిక్కిరిసింది. భక్తుల రద్దీని ముందే గుర్తించిన అధికారులు ఆ మేరకు చర్యలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు రాహుకేతు పూజలు చేయించుకున్నారు.

నేడు సూర్యగ్రహణం.. ప్రత్యేక అభిషేక పూజలు

సూర్యగ్రహణం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మామూలుగా గ్రహణాల సమయంలో ఆలయాలు మూసి వేసి...తర్వాత శుద్ధి చేసి పూజలు చేసిన తర్వాత తెరుస్తారు. శ్రీకాళహస్తి రాహుకేతు క్షేత్రం కాబట్టి గ్రహణాలకు అతీతం. ఇక్కడ గ్రహణ సమయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేయనున్నారు. ఆ మేరకు ఏర్పాట్లు చేసున్నారు.







ADMISSIONS

■ 10th పాస్/Inter/Polytechnic/ ITI/ డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులకు 100% ఉద్యోగ అవకాశం గల నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సులందు Spot అడ్మిషన్ల కొరకు సంప్ర :9347762224. [T-863265]

COACHING

■ **Free Spoken English** Training Starts on 21st August for Admission Cont: Adroit Language Theatre, Prakasam Rd,TPTi, 7799603405. [T-91]

DIRECT FINAL YEAR

■ Join direct final year & complete your course for Discontinued Students only 10th/12th All Degree, DiP, B.Tech - UGC Universitys. ✆ 9600037090, 9885534311. [T-87]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]



PLOT FOR SALE

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ **తిరుపతి-శ్రీకాళహస్తి రోడ్డుకు శ్రీ ఇంజనీరింగ్** కాలేజ్ దగ్గర తుడా అప్రూవల్ ప్లాట్లు అం. రూ. 32,000/- వెంకటగిరి రోడ్డు వాంపల్లి-బీమవరం దగ్గరDTCPఅప్రూవల్ ప్లాట్లుఅం. రూ.12,000/- స్పాట్ రిజిస్ట్రేషన్,10%డిస్కౌంట్.9705484242. [T-2251]

■ **పెరుమాళ్ళపల్లి, తిరుపతి రూరల్ పద్మావతి గార్డన్స్-2** వెంచర్ నందు ప్లాట్ నెం.192లో 50 అంకణములు అమ్మబడును. ✆ 7780477640, 9866375840. [T-5207]

TOLET

■ **తిరుపతిలో ఇండ్లు, ఆఫీసులు, గోడౌన్‌లు,** షాపులు, గెస్ట్‌హౌస్‌లు బాడుగకు కావాల్సినవారు,ఇవ్వదలచినవారు సంప్ర: బ్రిడ్జి కన్సెల్టెన్సీ,తిరుపతి, 9949906584. [T-845982]

■ **తిరుపతి నరసింహతీర్థం రోడ్డు మహతికి** దగ్గరG+5 (16.800 Sqft) 40 Executive PGరూమ్స్,అటాచ్‌బాత్‌రూం,లిఫ్ట్, పార్కింగ్, మినరల్ వాటర్, జనరేటర్, సోలార్ వాటర్ హీటర్ సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును.✆ 99499 29883, 98490 96613. [T-2256]




ASTROLOGY



NUMEROLOGY

■ పేరులోఒకఅక్షరం మార్పుద్వారా అదృష్టాన్ని పొందండి. సమస్య ఏదైనా పరిష్కారం ఒక్కటే అదే పవర్ ఆఫ్ న్యూమరాలజీ. డా॥నెహ్రూ, డా॥ కిరణ్‌నెహ్రూ,న్యూమరాలజిస్ట్, 9392426726. [T-863014]

HEALTH CARE



DIABETOLOGIST

■ డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటిస్ సంబంధిత సమస్యలు, డయాబెటిక్ ఫుట్‌కేర్, Diabetic Unhealed wounds, జ్వరం, బి.పి. సం:భవానీ నగర్,తిరుపతి ✆ 0877-2226533. [T-845972]

WEIGHT LOSS



■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14248]



TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ తేది -2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9కావేరి పుష్కరాలు3రో. 3,500/- (తమిళనాడు),18/9కావేరిపుష్కరాలు5రో. 5,500/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845980]



■ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.Pay tm e Kyc అకౌంట్స్ Open చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ,యువకులు కావలెను. సంప్రదించండి: 9491478203. [T-845983]

■ GST, CDSL Approval / GST Suvidha కేంద్రాలకు చిత్తూరు జిల్లా ఏరియాల వారిగా Franchisees ఇవ్వబడును. ✆ 9177800021, 9121499729. [T-845874]

■ Wanted Sales Executives to work in HDFC Bank at Madanapalli. Contact Cell: 9000119756, 8886120830. [T-863267]

■ **పీలేరులో బాలికల కళాశాల** నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Q: Any Degree with PGDCA/Inter with Certificate Course మంచి జీతం, భోజన వసతి కల్పించబడును. సంప్ర॥ 8332040365 [T-845930]

■ **మేనేజర్16,000,అకౌంటెంట్ 12,000,** కం.ఆపరేటర్ 8,000, రిసెప్షనిస్ట్ 8,000, క్యాషియర్, సూపర్‌వైజర్ 10,000, కస్టమర్‌కేర్ 10,000.సంప్ర: 9666190330. [T-863188]

■ **ఆటోమొబైల్** దిగ్గజం మహీంద్రాలో ఉద్యోగ అవకాశాలు: సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (పీలేరు, శ్రీకాళహస్తి, చిత్తూరు, పలమనేరు, వి.కోట) మెకానిక్స్ & ఎలక్ట్రిషన్ కం ఏసి టెక్నీషియన్, ఫ్లోర్ కంట్రోలర్, క్వాలిటీ కంట్రోలర్, పెయింటర్, సంప్ర: బాలాజీ ఏజెన్సీస్ & ఇండస్ట్రీస్ తిరుపతి ✆ 7729990105, e-mail: venky.mahindra@gmail.com [T-5204]

■ **సరైనఉద్యోగం కోసంఎదురుచూస్తున్నారా!** ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలుకల్పించబడును.సంప్ర:Grow Center, Opp.Palani Theatre, R.C. Road, Tirupati,✆9177763174, 7032649950. [T-4081]

■ **మ్యారేజి ఆఫీసు నందు పనిచేయుటకు** లేడీ కస్టమర్‌కేర్ ఆఫీసర్ కావలెను. Age: 30+ (Married Only) Qul: Any Degree with Computer స్కిల్స్, జీతం:7వేలు-10వేలు. సంప్ర: K.T.రోడ్, Opp. K.T. Quarters, Tirupati, ✆ 8309763574. [T-2185]

■ **కంప్యూటర్ వున్న వారికి** Home based Data Entry woks, Form Filling, Pages Typing,Address Typing,HTML Taging, Earn 10K-25K,తిరుపతి, 9052369225. [T-2646]

■ **SSC/Inter చదివిన అభ్యర్థులకు** కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ద్వారా & డిగ్రీ/B.Tech వాళ్ళకు ప్రైవేట్ బ్యాంకులలో ఉద్యోగాలు కలవు.S:SSC to Inter (10,000),డిగ్రీ/ B.Tech (20,000 to 25,000). ✆ 9000180616. [T-2686]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు Tally లో అనుభవం కల్గిన అకౌంటెంట్ కావలెను. సంప్రదించండి సెల్: 95810 24968. [T-2254]

■ **శ్రీ బాలజీ ఉడ్‌సైడ్ A/c రెస్టారెంట్** SVC ఏరియా, తిరుమల నందు క్యాషియర్స్, కెప్టన్స్, వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. ✆ 9000202795, 9440277720. [T-5201]

■ మీ అర్హతకు తగిన ఉద్యోగం! Free Career Counciling తో Bangalore Company లలో BPO/Voice/Non-Voice/Banking/Web Design/ Software డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగం జీ: 10K to 20K Q: SSC to PG 7329998930 [T-2669]

■ అటెండర్స్, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ Op, నర్సులు, DMLT ఆండ్రాయిడ్ డెవలపర్స్, జావా Govt. ఔట్‌సోర్సింగ్‌లో పనిచేయుటకు కావలెను. పూర్ణజాబ్ కన్సల్టెన్సీ,తిరుపతి, 7386784550. [T-2635]

■ **Wanted Computer Operators.** Compu ter Work. Qlf: Minimum Computer Knowle dge. Sal: 6000/- to 10,000/-. Any info: 9100358988. Renigunta Road (Tirupati). [NA-7184]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతులకు కొత్తరకం మోటార్లు



పలమనేరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

- విద్యుత్ ఆదాకు ఫైవ్ స్టార్ రేటింగ్‌తో తయారీ
- జీపీఆర్ఎస్ ద్వారా సెల్‌ఫోన్‌కు అనుసంధానం
- ఎస్ఎంఎస్ ద్వారా పవర్ ఆఫ్ ఆన్ సమాచారం
- ఉచితంగానే మోటార్ల పంపిణీ..ఐదేళ్ల సర్వీసింగ్ ఫ్రీ



వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, ఇంధనాన్ని ఆదా చేయాలనే తలంపుతో ప్రభుత్వం ఫైవ్‌స్టార్ రేటెడ్ సబ్‌మెర్సిబుల్ మోటార్లను రైతులకు పంపిణీ చేయనుంది. దీనికి సంబంధించి తొలుత 5 హెచ్‌పీ మోనోబ్లాక్ మోటార్లను వాడే రైతుల వివరాలను ప్రైవేటు ఏజెన్సీ సేకరిస్తోంది. ఈ ప్రక్రియ ప్రస్తుతం పలమనేరు ట్రాన్స్‌కో డివిజన్‌లో ప్రారంభమైంది.

పలమనేరు:

వ్యవసాయం కోసం రైతులు అధిక విద్యుత్ శక్తిని లాగే లోకల్ బ్రాండ్ల మోటార్లను వాడుతున్నారు. తద్వారా కరెంటు వినియోగం పెరుగుతోంది. దీన్ని ఆదా చేసేందుకు డిస్కం, ఈఈఎస్ఎల్(ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్) సంయుక్తంగా ఏడీఎంఎస్(అగ్రికల్చర్ డీమ్డ్ మేనేజ్‌మెంట్ సైడ్ మేనేజ్‌మెంట్) ప్రాజెక్టు పేరిట చేపడుతున్నాయి. పలమనేరు ట్రాన్స్‌కో డివిజన్‌కు సంబంధించి బోరు సర్వీసులు 17 వేల దాకా ఉన్నాయి. ఇందులో 10 శాతం మోనోబ్లాక్ మోటార్లు ఉన్నట్టు ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. దీన్నిబట్టి ఇక్కడ సుమారు 1,700 మంది రైతులకు తొలుత ఫైవ్ స్టార్ రేటెడ్ మోటార్లు, ప్యానెళ్లను అందించనున్నారు. దీనికి సంబంధిత ప్రాంతంలో పనిచేసే సిమ్‌ను రైతు సెల్‌ఫోన్‌కు వేసుకుంటే పవర్ వివరాలు, మోటారు ఆన్ అండ్ ఆఫ్ సెల్‌ఫోన్ ద్వారానే చేసుకోవచ్చు. రైతు సెల్‌కు సందేశాలు సైతం వస్తుంటాయి. జిల్లాలో 1.7లక్షల వ్యవసాయ సర్వీసులున్నాయి. మొత్తానికి అమర్చితే సుమారు 35శాతం దాకా కరెంటు వినియోగం తగ్గుతుందని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు.

త్వరలో సబ్‌మెర్సిబుల్ మోటార్ల రీప్లేస్‌మెంట్..

ప్రస్తుతానికి 5హెచ్‌పీ మోనోబ్లాన్ మోటార్లను మాత్రం మార్పు చేయనున్నారు. జిల్లాలో భూగర్భజలాలు సరాసరి 800 నుంచి 1000 అడుగులకు పడిపోయాయి. దీంతో రైతులు 7.5 నుంచి 10 హెచ్‌పీ బోర్ మోటార్లను వినియోగిస్తున్నారు. రెండో దశలో సబ్‌మెర్సిబుల్ బోరుమోటార్లను సైతం అందించనున్నట్టు ఏడీఎంఎస్ నిర్వాహకులు సతీష్ తెలిపారు. వీటిని రైతులకు ఉచితంగానే అందజేయడమేగాక ఐదేళ్లదాకా సర్వీసింగ్ సైతం సంబంధిత కంపెనీలే చేపట్టనున్నాయి.

మొబైల్ ద్వారానే మోటార్ ఆన్ ఆఫ్..

గతంలో రైతులు కరెంటు వచ్చినప్పుడు మోటారు వేసేవారు. బావిలో నీళ్లు అయిపోయినా మోటార్లు ఖాళీగా రన్ అయ్యేవి. బోర్లలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఆటోమేటిక్ స్టార్టర్లు ఉన్నప్పటికీ పవర్ రాగానే ఇవి మోటార్లను మాత్రమే స్టార్ట్ చేస్తాయి. ఆఫ్ చేయడం కుదరదు కాబట్టి ఖాళీ మోటార్లు పోవాల్సిందే. తద్వారా అనవసరంగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. ప్రస్తుతం పంపిణీ చేసే మోటార్లతో ఆ పరిస్థితి ఉండదు.

ట్రాన్స్‌కోకు పెరగనున్న ఆదాయం..

కొత్త మోటార్ల ద్వారా ట్రాన్స్‌కోకు ఆదాయం పెరగడమేగాక రైతులకు లోఓల్టేజ్ సమస్య తీరనుంది. ఇప్పటికీ 30 శాతం మంది రైతులు 5హెచ్‌పీ మోటార్ల రిజిస్ట్రేషన్లతో 7.5, 10 హెచ్‌పీ మోటార్లను వినియోగిస్తున్నారు. దీంతో వాటికి అమర్చిన ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం చాలక తరచూ లో వోల్టేజ్ సమస్యలొస్తున్నాయి. రైతులు ట్రాన్స్‌ఫార్మర్ స్థాయిని పెంచుకునేందుకు హెచ్‌పీకి రూ.1,260 చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం అమర్చుతున్న మోటార్లతో ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంచుతారు. ట్రాన్స్‌కోకు ఒక్కో సర్వీసుకు నెలకు ఇంటి బిల్లుతో కలిపి రూ.30 సర్‌చార్జి అదనంగా వస్తుంది. ఈ విషయమై పలమనేరు ట్రాన్స్‌కో ఏడీ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ పవర్‌ను ఆదా చేసేందుకు ఇదో మంచి మార్గమని, త్వరలోనే ఈ సిస్టం అందుబాటులోకి రానుందని తెలిపారు.

ఆర్టీసీని కాపాడుకుందాం



చల్లా చంద్రయ్య

మదనపల్లె రూరల్ : ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తున్న ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య చెప్పారు. ఎన్ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కాగడా జెండా ఆవిష్కరణ ఉత్సవానికి ఆదివారం మదనపల్లెకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. విభజన తర్వాత ఆర్టీసీ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని చెప్పారు. హైదరాబాద్‌లో 14 విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రభుత్వం రక్షించుకుంటే రూ.2,000 కోట్లు ఆర్టీసీకి వస్తుందన్నారు. ప్రైవేటు వ్యక్తులు టూరిస్ట్, కాంట్రాక్ట్ క్యారేజీల పేరుతో అక్రమ రవాణా చేస్తూ ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం దీన్ని అరికడితే రూ.1,700 కోట్ల అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. నష్టాల సాకుతో పల్లెవెలుగు సర్వీసులు ఎత్తేయాలన్న ప్రభుత్వ దుర్మార్గ చర్యను ఎన్ఎంయూ వ్యతిరేకిస్తోందన్నారు. ప్రభుత్వం పల్లెవెలుగు సర్వీసులకు పన్ను నుంచి మినహాయింపు ఇస్తే నష్టాల ప్రసక్తే ఉండదన్నారు. పదో తరగతి ఉత్తీర్ణతతో ఉద్యోగాలు కల్పిస్తున్న ఆర్టీసీని నిర్వీర్యం చేసేలా కాకుండా మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో, మరే ఇతర రవాణా సంస్థల్లో లేని విధంగా పది రూపాయల చెల్లింపుతో పది లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని ఎన్ఎంయూ కార్మికులకు అందిస్తోందన్నారు. సెప్టెంబర్ 12న విజయవాడలో రాష్ట్ర స్థాయిలో జరిగే గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారని, ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమంపై చర్చిస్తామని చెప్పారు.

సైద్ధాంతిక దాడులను తిప్పికొట్టండి

తిరుపతి కల్చరల్: ఆర్ఎస్ఎస్, బీజేపీ చేస్తున్న సైద్ధాంతిక దాడులను తిప్పికొట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గంధమనేని శివయ్య భవన్‌లో ఆదివారం సీపీఐ జిల్లా సమితి సభ్యులకు మూడు రోజుల రాజకీయ, సైద్ధాంతిక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో వామపక్ష, లౌకిక శక్తులపై దాడులు పెరిగాయన్నారు. నేడు సోషల్ మీడియాను ఉపయోగించుకొని భావవాదాన్ని వ్యాపింప చేస్తున్నారని తెలిపారు. దేశంలోని ఉన్నత పదవుల్లో సైతం ఆర్ఎస్ఎస్ వాదులను కూర్చోబెట్టి ఉన్నత విద్యా విలువలను సైతం బీజేపీ కలుషితం చేస్తోందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.రామానాయుడు మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరిలో రాష్ట్ర మహాసభలు కడప నగరంలో జరుగుతాయని తెలిపారు. జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేసి అన్ని శాఖ మహాసభలు నిర్వహించాలన్నారు. మహా సభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బి.తులసేంద్ర, పి.వెంకటరత్నం, నాగసుబ్బారెడ్డి వివిధ అంశాలపై కార్యకర్తలకు బోధించారు.

మద్యంపై మహిళల పోరు

- పలమనేరులో దుకాణం మూత
- బోర్డు, ఫ్లెక్సీ చించివేసి నిరసన



ఎస్ఐ రాంభూపాల్‌తో గోడు వెళ్లబోసుకుంటున్న మహిళలు

పలమనేరు: జనావాసాల మధ్య ప్రారంభించిన మద్యం దుకాణాన్ని డ్వాక్రా మహిళా సంఘాలు మూయించారు. పలమనేరులోని గుడియాత్తం రోడ్డులో ఆదివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. తొలుత ఆ ప్రాంతానికి చెందిన గ్రూపు మహిళలు పెద్ద ఎత్తున మద్యం దుకాణం వద్దకు చేరుకుని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. అక్కడున్న బోర్డును చించివేశారు. తరువాత దుకాణాన్ని మూయించేశారు. అధికారులు, మద్యం దుకాణ యజమానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడే రోడ్డుపై కొంతసేపు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. నిత్యం కళాశాలలకు, పాఠశాలలకు ఈ మార్గంలో విద్యార్థులు వెళుతుంటారని, మసీదులు, చర్చి ఉన్న చోట మద్యం షాపును ఎలా ప్రారంభిస్తారని మహిళలు ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఇదంతా జరుగుతోందని, ఇక్కడ మద్యం దుకాణాన్ని ఎలా నిర్వహిస్తారో తాము చూస్తామని హెచ్చరించారు.

ఆదిని బర్తరఫ్ చేయాలి

- దళిత సంఘాల డిమాండ్



అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నగరి : మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలపై నిరసనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం స్థానిక బస్టాండు ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు ధర్నా చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసిన అనంతరం వారు మంత్రి ఆదినారాయణ రెడ్డికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఆదినారాయణ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. రాజకీయ నాయకులు దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే ఎట్టి పరిస్థితిలోను సహించబోమన్నారు. దళితులు చదువుకోరు.. శుభ్రంగా ఉండరు అంటూ మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఆదినారాయణ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, ఆయనతో క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల మృతిచెందిన ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు వై.మునికృష్ణయ్యకు దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు.

పూతలపట్టులో రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న దళిత నాయకులు

పూతలపట్టు : దళితులను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని దళితసంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం పూతలపట్టులో వివిధ దళితసంఘాల నాయకులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం పాకాల వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి వ్యాఖ్యలు రాష్ట్రంలో 1.6 లక్షల మంది దళితుల మనోభావాన్ని దెబ్బతీశాయని చెప్పారు. దళితుల గురించి తక్కువచేసి మాట్లాడడం దారుణమన్నారు. దళిత సంఘం జిల్లా కార్యదర్శి శివాజీ, నాయకులు మురళి, బాబు, గోవిందు, బందార్లపల్లె రామమూర్తి, ఎంఎస్ మణి, జీవరత్నం, రామ్మూర్తి, వెంకటరమణ పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని బంగారక్కకు పూజలు



బంగారక్కకు పొంగళ్లు తీసుకువెళ్తున్న మహిళలు (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో బంగారక్క అమ్మవారు

గుడిపాల: వర్షాలు బాగా కురవాలని మండలంలోని వసంతాపురం గ్రామంలోని చెరువుకట్టపై ఉన్న బంగారక్కకు ఆదివారం గ్రామస్తులు పొంగళ్లు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో సామూహికంగా పొంగళ్లు పెట్టి వారివారి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా పడాలని రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

అడవిచేను గ్రామంలో: మండలంలోని అడవిచేను, పాపసముద్రం గ్రామస్తులు ఆదివారం కన్నికాపరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. మట్టి విగ్రహాలతో కన్నికలమ్మను ప్రతిష్టించారు.

సంపూర్ణ అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం



పరీక్ష రాస్తున్న వయోజనులు

గుడిపాల: ప్రతి ఒక్కరూ అక్షరాస్యులైనప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సాక్షరభారత్ సూపర్‌వైజర్ చిన్నారెడ్డి పేర్కొన్నారు. గుడిపాల మండలంలో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షలను నూతన అక్షరాస్యులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 27 గ్రామపంచాయతీల్లో 627 మందికి ఈ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం పేయనపల్లె, కొత్తపల్లి, చీలావల్లె పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.

బలిజల సమస్యల పరిష్కారానికి కృషి

చిత్తూరు కార్పొరేషన్: బలిజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర కాపునాడు జేసీ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో జిల్లా కాపు నాయకులతో సమావేశం నిర్వహించారు. బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలను బీసీ జాబితాలో చేర్చాలంటూ ముద్రగడ పద్మనాభం చేయనున్న దీక్షకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని గ్రామ, మండల, డివిజన్, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభాకర్, శరవణ, శాంతమూర్తి, రమేష్ పాల్గొన్నారు.

నగర విద్యుత్ సమాచారం

చిత్తూరు(కార్పొరేషన్) : చిత్తూరు నగరంలో లైన్‌కట్, పవర్‌కట్ పై ప్రాంతాల వారీగా 'ఫ్యూజ్ ఆఫ్‌కాల్' ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే సిబ్బంది పరిష్కారం తెలియజేస్తారు.

మిట్టూరు : 08572 – 236722

(ప్రాంతాలు : గూల్సింగ్‌పేట్, గంగనపల్లె, మిట్టూరు, జెడ్పీ ఆఫీసు ఏరియా, కొండమిట్ట, మోసానిక్‌గ్రౌండ్, బాలాజీనగర్, చర్చివీధి)

కొంగారెడ్డిపల్లె : 08572 – 231766

(ప్రాంతాలు : ఎస్టేట్, కట్టమంచి, బీవీరెడ్డికాలనీ, లక్ష్మీనగర్‌కాలనీ, కొంగారెడ్డిపల్లె, సాంబయ్యకండ్రిగ, కొత్తబస్టాండురోడ్డు.)

నాయనిచెరువులో..
అభివృద్ధి నామమాత్రమే



పల్లె వ్యథలు

- పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- డ్రైనేజీ కాలువలు లేక ఇక్కట్లు
- రోడ్డుపాలవుతున్న తాగునీరు
- పట్టించుకోని అధికారులు

చిత్తూరు రూరల్:

చిత్తూరు మండలం నాయని చెరువు పంచాయతీలో సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రధానంగా మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, బహిరంగ మల, మూత్రవిసర్జనకు స్వస్తి పలకాలని పదే పదే చెబుతోంది. అయితే ఇక్కడి అధికారులు ఆ దిశగా పనిచేయడం లేదు. గ్రామస్తులకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన లేదు. ఈ కారణంగా అభివృద్ధి పనులు ఏవీ ముందుకు సాగడం లేదు. అలాగే కరెంటు, రేషన్ కార్డు, రుణాలు తదితర సమస్యలు ఉన్నాయి.

ప్రధాన సమస్యలు ఇలా..

- నాయనిచెరువు గ్రామంలో తాగునీరు రోడ్డుపాలవుతోంది. చాలా చోట్ల కొళాయిలకు బిరడాలు లేక ఈ పరిస్థితి ఏర్పడింది. గుక్కెడు నీళ్ల కోసం పలు గ్రామాల్లో అష్టకష్టాలు పడుతున్నారు. అయితే ఇక్కడ తాగునీటి వసతి పుష్కలంగా ఉన్న ఆదా చేసే వారు కరువయ్యారు.

పంచాయతీ వివరాలు

గ్రామాలు	– నాయనిచెరువు, చెన్న సముద్రం
కుటుంబాలు	– 239
వీధులు	– 7
మొత్తం జనాభా	– 980
పురుషులు	– 500 మంది
స్త్రీలు	– 480 మంది

- ఈ పంచాయతీలోని గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. అయినా క్షేత్రస్థాయి అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.
- నాయని చెరువు, చెన్న సముద్రం గ్రామాల్లో సీసీ రోడ్లు ఉన్నా మురుగు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో వీధులపై మురుగు ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు.
- వర్షం వస్తే మురుగు నీరు రోడ్డుపై పారి దుర్గంధం వెదజల్లుతోంది.
- ఈ పంచాయతీలో వందలాది కుటుంబాలు నివసిస్తున్నా సౌకర్యాలు కల్పించకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడి పోయింది.
- రేషన్‌కార్డులు లేక చాలా మంది ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను పొందలేకపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను కూడా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.
- నాయనిచెరువు చెరువులో భవన శిథిలావస్థలను, చెత్త చెదారాన్ని పడేస్తున్నారు. ప్రభుత్వం చెరువు అభివృద్ధికి పూడిక తీత పనులను చేపట్టినా ప్రయోజనం లేకుండా పోయింది.



వెలుగుతున్న వీధిలైటు



ట్యాపులేని వీధి కొళాయి

కాలువలు ఏర్పాటు చేయాలి



మా గ్రామంలో కొన్ని వీధులకు డ్రైనేజీ కాలువలు లేవు. ఈవిషయంపై పలు మార్లు అధికారులకు విన్నవించుకున్నాం. పట్టించుకునేవారు లేరు. ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాం.

– శేఖర్, నాయనిచెరువు

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం..

ఇప్పటికే పంచాయతీలో చాలా వరకు అభివృద్ధి పనులు చేపట్టాం. మరికొన్ని పనులకు సంబంధించి అధికారులకు ప్రతిపాదనలు పంపాం. ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే తక్షణమే స్పందిస్తున్నాం. అభివృద్ధికి గ్రామస్తులు కూడా సహకరించాలి.

– మునిరాజులు యాదవ్, సర్పంచ్

నేడు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అర్జీలను స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వాడకం

- నిషేధం ఉన్నా యథేచ్ఛగా విక్రయాలు
- అధికారుల పర్యవేక్షణ కరువు



నరహరిపేట వద్ద ఉన్న చెత్తలో పాలిథిన్ కవర్లు

గుడిపాల: పాలిథిన్ వస్తువులు, కవర్లు నిషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటి అమలు నేటికీ సక్రమంగా జరగడం లేదు. దీంతో గ్రామాల్లో పాలిథిన్ కవర్ల వాడకం మరింతగా పెరిగింది. గుడిపాల మండలంలో ప్రతిషాపు, హోటళ్లలో పాలిథిన్ కవర్లు, వస్తువులు విక్రయిస్తున్నారు. వినియోగదారులు వాటి అవసరం తీరిపోయిన తరువాత రోడ్లపైన, గ్రామ పరిసరాల్లో వేస్తున్నారు. వీటిని ఆవులు, మేకలు, పందులు తిని మృత్యువాత పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. పంటపొలాల్లోకి పాలిథిన్ కవర్లు చేరి దిగుబడిపై ప్రభావం చూపుతున్నాయని రైతులు చెబుతున్నారు. నిషేధాన్ని అమలుచేసే అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కార మార్గాలపై దృష్టిసారించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాలిథిన్ వినియోగంతో వచ్చే అనర్థాలపై స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. పాలిథిన్ కవర్లు వినియోగించే వారిపై కన్నా వాటిని తయారుచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

వెండితెర తెలుగు/తమిళం



విజయలక్ష్మి	– నేనే రాజు నేనే మంత్రి
శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– లై
దేవి	– ఆనబెల్ క్రియేషన్
చాణుక్య	– ఆనందోబ్రహ్మ
ఎంఎస్ఆర్	– జయ జానకి నాయక
ఆనంద	– భైరవ (త)
వెంకటేశ్వర	– పొదువాగ యన్ మనసు తంగం (త)

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఉష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) కోశరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) నూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింఫోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థ్రోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరుసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్సిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate



steps for the given input.
Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet


13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది



చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు




మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?


భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సమూహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



Big C®
U can't hide temptation

ధన్యవాదాలు

18-08-17న తిరుపతిలో మా 4వ నూతన షోరూమ్‌కు
పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రజానీకానికీ,
తోడ్పాటునందించిన ప్రతిఒక్కరికీ.. మా హృదయపూర్వక ధన్యవాదాలు..



డబుల్ ధమాక ఆఫర్*

మొబైల్ కొనుగోలుపై ప్రతి వారం లక్కీ డ్రా & ఖచ్చితమైన బహుమతి కూడా!!

18-08-2017 to 07-09-2017

* Conditions apply

మొత్తం **45** బహుమతులు*

ప్రతి వారం **15** బహుమతులు*
లక్కీ డ్రాలో ఇవ్వబడును

1 హోండా యాక్టివ బైక్స్,
2 ఎల్.ఇ.డి. టీవీలు,
3 ఎయిర్ కూలర్స్,
4 మిక్సర్స్
5 హోమ్ థియేటర్స్,
(ఈ ఆఫర్ తిరుపతిలో ఉన్న 4 షోరూములలో మాత్రమే)

లక్కీడ్రా తీయబడు తేదీలు : 25-08-2017, 01-09-2017, 08-09-2017



3 Honda Activa Bikes



6 LED Tvs



9 Singer Coolers



12 Singer Mixers



15 Philips Home Theatres

తిరుపతిలో క్రొత్తగా ప్రారంభించడిన
బిగ్'సి' 4వ షోరూం పద్మావతి కాంప్లెక్స్,
AIR బై పాస్ రోడ్, అన్నమయ్య సర్కిల్

లక్కీ డ్రా ఆఫర్ బిగ్'సి' మదనపల్లి షోరూంలో కూడా వర్తించును. సి.టి.ఎం. రోడ్, ఎ.యస్.ఆర్. మూవీ లైన్ ఎదురుగా, మదనపల్లి
మదనపల్లిలో ప్రతి వారం లక్కీ డ్రాలో 1 ఎల్.ఇ.డి. టీవీ, 1 ఎయిర్ కూలర్, 1 మిక్సర్, 2 హోమ్ థియేటర్స్ ఇవ్వబడును.
బంపర్ డ్రాలో ఒక హోండా యాక్టివ ఇవ్వబడును.



శ్రీవారి దర్శనానికి 10 గంటలు

సాక్షి, తిరుమల: వారపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు 64,433 మంది శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 31 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 12 గంటలు, టైంస్లాట్ ప్రకారం కాలిబాట భక్తులు, రూ.300 టికెట్ల భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.3.74 కోట్లు లభించాయి.

కురిసింది వాన.. IV లో



తిరుపతిలో జలమయమైన రోడ్డు

సాక్షి తిరుపతి సిటీ

www.sakshi.com సోమవారం 21-8-2017

రెండు నెలల క్రితం తంబళ్ల పల్లె మండలం బి.కొత్త కోటలో ఓ విద్యార్థి సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టాడు. కాసేపటికే అది పేలిపోయింది. ఇల్లు స్వల్పంగా బీటలువారింది.

మదనపల్లె పట్టణంలో సురేష్ (పేరుమార్చాం) డిగ్రీ ఫైన లియర్ చదువుతున్నాడు. ఇతనికి సెల్‌ఫోన్ అతిగా వాడడం అలవాటు. కొన్ని గంటల పాటు చాటింగ్ చేస్తూ గడిపేస్తుంటాడు. ఇటీవల చార్జింగ్ పెట్టి ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అది విపరీతమైన వేడి ఎక్కినా మాట్లాడడం మానలేదు. అంతే ఒక్కసారిగా పేలిపోయింది. చెవి భాగం దెబ్బతిని ఆస్పత్రి పాలయ్యాడు.



సెల్‌లోనే సర్వస్వం

ప్రస్తుతం సెల్‌ఫోన్‌లో అన్నీజరిగి పోతున్నాయి. బస్సు, రైల్వే టికెట్ల నుంచి వివిధ రకాల పౌరసేవల వరకు అన్నీ మొబైల్ ఫోన్లలోనే చేసేస్తున్నారు. అలాగే గంటల తరబడి చార్జింగ్లు , సెలబ్రిటీలతో సెల్ఫీలు, ఫొటోలు, వ్యక్తిగత సమాచారం, ఇతర విలువైన సమాచారం, వీడియో గేమ్స్, ఆన్‌లైన్‌లో పాటలు, వీడియోలు, ఒకటేమిటి అన్నీ చూస్తూ బిజీబిజీగా గడిపేస్తున్నారు.

హాట్ సెల్!

- తరచూ పేలుతున్న సెల్‌ఫోన్లు • భయాందోళనలో విద్యార్థులు
- జాగ్రత్తగా వాడితే మంచిది • లేకుంటే ప్రమాదం తప్పదంటున్న నిపుణులు



యూనివర్సిటీక్యాంపస్: ఒకప్పుడు పుస్తకం హస్తభూషణం అనే నానుడి ఉండేది. ఇప్పుడు కాలం మారిపోయింది. యువత చేతిలో మొబైల్ హస్తభూషణంగా మారింది. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్ తదితర యాప్‌లతో యువత బిజీబిజీగా ఉంటోంది. గంటల తరబడి సెల్‌ఫోన్లు వాడడం వల్ల రేడియేషన్ పెరిగిపోతోంది. తరచూ సెల్‌ఫోన్లు వేడెక్కిపోతున్నాయి. చార్జింగ్ పెట్టేటప్పుడు.. వాడే సమయంలో పేలిపోయి ప్రాణాల మీదకు వస్తోంది. ఇప్పటికే జిల్లాలో రెండు మూడు ఘటనలు చోటుచేసుకున్నాయి. మరిన్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే సూచనలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు.

తిరుపతిలో అధికం

నగర జనాభా 3.9 లక్షలు. ఎస్వీయూ, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ, స్విమ్స్ యూనివర్సిటీ, రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, ఎస్వీ వ్యవసాయ కళాశాల, రెండు మెడికల్ కళాశాలలు, 10 డిగ్రీ కళాశాలలు, తిరుపతి నగర శివార్లలో కలిపి 10 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 25 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది స్మార్ట్ ఫోన్లు వాడుతున్నారు. అలాగే నగరంలో 3.9 లక్షల జనాభాలో స్మార్ట్ ఫోన్లు వాడే వారి సంఖ్య దాదాపు లక్ష దాకా

▶ మిగతా II లో

తక్కువగా ఉపయోగించాలి



“ సెల్‌ఫోన్లను సాధ్యమైనంత వరకు తక్కువగా ఉపయోగించాలి. ముఖ్యంగా డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్లు వాడడం మంచిదికాదు. నడుస్తున్నప్పుడు ఫోన్ చేస్తూ, చాటింగ్‌చేస్తూ వెళ్లడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.

-పవన్ కుమార్, పరిశోధక విద్యార్థి, ఎస్వీయూ

నాట్య నీరాజనం



తిరుమల నాద నీరాజనం వేదికపై ఆదివారం భరత నాట్య నృత్యప్రదర్శన విశేషంగా సాగింది. బెంగఊరుకు చెందిన ఇందుమతి, లక్ష్మి ఈ నాట్యప్రదర్శన నిర్వహించారు. పలు ఘట్టాలను కళ్లకు కట్టినట్లు అభినయం చేస్తూ ప్రేక్షకులను కట్టిపడేశారు. కళాకారులకు నాద నీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

సాక్షి, తిరుమల

తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉద యం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ
ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ
ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ
ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం
ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ
ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ
శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ
ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ
ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ
ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25
ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

శ్రీవారిని దర్శించుకున్న
ప్రముఖులు

తిరుమల శ్రీవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో అదనపు డీజీ వీఎస్‌కే కౌముది, తెలంగాణ విప్ కొప్పుల ఈశ్వర్, వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.

సాక్షి, తిరుమల





శ్రీవారి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో అదనపు డీజీ వీఎస్‌కే కౌముది, కుటుంబ సభ్యులతో తెలంగాణ విప్ కొప్పుల ఈశ్వర్

హలో‘సెల్’!

► Iవ పేజీ తరువాయి

ఉంటుంది. వీరిలో 10 నుంచి 15 శాతం మందే బ్రాండెడ్ ఫోన్లు వాడుతుండగా మిగిలిన వారు ద్వితీయ, తృతీయ స్థాయి, చైనా కంపెనీల స్మార్ట్ ఫోన్లు వాడుతున్నట్లు ఇటీవల ఓ సర్వేలో వెలుగుచూసింది. వీరిలో ఎక్కువ శాతం మంది ప్రమాదం అంచున ఉన్నట్టు ఆ సర్వే సంస్థ తేల్చింది.

సురక్షితంగా వాడాలి

చాలా మంది ప్రమాదం అని తెలిసినా చార్జింగ్ సమయంలో మాట్లాడుతుంటారు. దీనివల్ల వేడి ఉత్పత్తి అయ్యి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఫోన్‌లోని బ్యాటరీపై ఒత్తిడి పెరిగినప్పుడు అంతర్గతంగా షార్క్ సర్క్యూట్ అయ్యి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అంతేగాకుండా ఎక్కువ మంది జీన్స్ ప్యాంట్లు, బిగుతైన దుస్తులు ధరిస్తున్నారు. అలాంటి జేబుల్లో ఫోన్లు పెడితే బ్యాటరీపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

నాశిరకం కంపెనీలతో ప్రమాదం

అన్ని ఫీచర్లతో కూడిన బ్రాండెడ్ ఫోన్ల ధరలు ఎక్కువ. ద్వితీయ శ్రేణి కంపెనీలు తక్కువ ధరలకే అన్ని ఫీచర్లతో కూడిన ఫోన్లు అందుబాటులోకి తెచ్చాయి. కొన్ని చైనా కంపెనీలు చాలా తక్కువ ధరకు చాలా ఫీచర్లు కలిగిన స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నాయి. ఖరీదైన బ్రాండెడ్ ఫోన్లు కొనలేని వారు తక్కువ ధరకు లభిస్తున్న ఫోన్లను కొంటున్నారు. వీటి వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అక్కడక్కడా సెల్ ఫోన్లు పేలుతున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. అంతేగాకుండా ఈ ఫోన్ల వల్ల రేడియేషన్ పెరిగిపోతోంది. అవి వాడే వారికి చెవి నొప్పి, తలనొప్పి ఇతర సమస్యలు వస్తున్నాయి.

జాగ్రత్తగా వాడాలి



సెల్‌ఫోన్ల అవసరం పెరిగింది. ఇదే సమయంలో ఫోన్లను జాగ్రత్తగా వాడాలి. మార్కెట్‌లో తక్కువ ధరకు వచ్చే నాశిరకం బ్రాండ్‌లు కాకుండా మంచి కంపెనీ ఫోన్లను వాడడం మంచిది. దీనివల్ల ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది.

-ప్రియాంక, ఎంటెక్ విద్యార్థిని

ప్రయాణంలో సెల్‌ఫోన్ వద్దు

చాలా మంది ఒక వైపు ఫోన్లో మాట్లాడుతూ బస్సు ఎక్కడం, దిగడం, ఒక చేత్తో వాహనం నడుపుతూ మరో చేత్తో ఫోన్ మాట్లాడుతుంటారు. ఫోన్‌లో చాటింగ్ చేస్తూ రోడ్లపై నడుస్తున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేగాకుండా నడుస్తూ మాట్లాడేటప్పుడు ఒక్కో సారి ఫోన్ కిందపడి బ్యాటరీ పాడయ్యే ప్రమాదం ఉంది. దెబ్బతిన్న బ్యాటరీని మార్చుకోక పోతే బ్యాటరీ పేలే అవకాశం ఉంది. వినియోగదారులు బ్యాటరీలు, చార్జర్లు పాడైనప్పుడు తక్కువ ధరకు దొరికే వాటిని కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కొంతమంది ఫోన్ వేడిగా ఉన్నప్పుడు కూడా చార్జింగ్ పెడుతుంటారు. అది కూడా ప్రమాదమే. కొంత మంది రాత్రి సమయంలో మాట్లాడుతూనే చార్జింగ్ పెట్టి పడుకుంటున్నారు. బ్యాటరీ పూర్తిగా చార్జి అయిన తర్వాత కూడా అలాగే చార్జింగ్‌పెట్టడం మంచిది కాదు. దీనివల్ల బ్యాటరీ జీవితం కాలం తగ్గుతుంది.

ఆకాశవాణిలో నేటి కార్యక్రమాలు (103.2, 107.5 MHz)

తెల్లవారుజామున
3.00–6.00: తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సుప్రభాతం, తోమాల, కొలువు సేవలు ప్రత్యక్షప్రసారం
ఉదయం
6.00: ప్రబోధగీతం
6.05 : ఆంగ్లంలో వార్తలు
6.10: శివుని భక్తిగీతాలు
6.30: సుభాషితం
6.35 : చేనూ– సేద్యం
6.45 : ప్రాంతీయ వార్తలు
6.55 : సంస్కృత వార్తలు
7.00 : ప్రసార విశేషాలు
7.05 : వార్తలు
7.15: ప్రభాత రేఖలు
7.30: ఆరోగ్య సలహాలు
7.40: రాగం–భావం
8.15: ఆంగ్లంలో వార్తలు
8.30: జిల్లా సమాచారలేఖ
8.35: నవలా స్రవంతి
9.00: స్వరమంజరి
9.30: జోష్ కొత్త సినిమా పాటలు
10.00: వివిధభారతి కార్యక్రమాలు
11.00: విందాం నేర్చుకుందాం
మధ్యాహ్నం
12.00 : ఆంగ్లంలో వార్తలు
12.30 : వార్తలు
01.10 : పసిడిపంటలు
1.20 : ప్రాంతీయ వార్తలు
1.30: మన్‌చాహేగీత్ (హిందీపాటలు)
3.00 : సఖీసహేలీ (హిందీ పాటలు)
4.00: శాస్త్రీయ సంగీతం
4.30 : వనితా లోకం
సాయంత్రం
5.00: మీమాట మీ పాట
5.30: యువవాణి
6.00 : ఆంగ్లంలో వార్తలు
6.05 : ప్రసార విశేషాలు
6.10 : సంస్కృత వార్తలు
6.15 : ప్రాంతీయ వార్తలు
6.25: ‘అంతా నావాళ్లే’ నాటిక
6.45: తరిగొండ గీత రవళి
7.05 : వార్తలు
7.15: కిసాన్‌వాణి
రాత్రి
8.00: ప్రాంతీయ వార్తలు
8.10: హలో అభిరుచి
9.00 : ఆంగ్లంలో వార్తలు
9.30: చిత్రసీమ
10.00 : కర్ణాటక సంగీతం
11.00 : ప్రసార సమాప్తి

తిరుమల సేవల వివరాలు / మంగళవారం

సేవ	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
తోమాల సేవ	03.00	03.30	రూ.220	1
అర్చన	03.30	04.00	రూ.220	1
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజల్‌సేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			



తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	–	07.20
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	09.55
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	14.50	
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా॥ 4.30 వరకు	సర్వదర్శనం
సా॥4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రమాణాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

నిరాశ్రయులకు చేయూతనివ్వండి


విద్యాసామగ్రిని పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు

తిరుపతి రూరల్ : సమాజంలో నిరాదరణకు గురవుతున్న నిరాశ్రయులకు చేయూత నివ్వాలని తిరుపతికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లుపల్లి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి కొత్తపేటలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, బిస్కట్లు, పెన్నులు, బ్రష్‌లు, విద్యా సామగ్రిని అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తమ ఆదాయంలో కొంత భాగమైనా సామాజిక సేవకు కేటాయిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగానే సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా అనాథ, వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల ఆశ్రయాల్లో తమ వంతుగా సాయం చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ సభ్యుడు మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వసతిగృహం విద్యార్థుల మధ్య కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కిషోర్‌రెడ్డి, సభ్యులు ప్రణీత్‌రెడ్డి, కిరణ్, రామకృష్ణ, యువరాజు, వరప్రసాద్, లీలాప్రకాష్, కీర్తి, శ్రీనివాసులు, యతీష్, శంకర్, మురళీ, చక్రధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాస్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షలు

తిరుపతి కల్చరల్ : రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబసభ్యుల సౌకర్యార్థం రాస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. శంకర నేత్రాలయం వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత కంటి వైద్య పరీక్షలు చేపట్టారు. 230 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 41 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కంటి వైద్యులు తేజోవతి, బాలాజీరెడ్డి, రవి, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

యోగాతో ఏకాగ్రత


ఎనర్జీ డ్రింక్‌ను అందిస్తున్న డాక్టర్ సుధారాణి

తిరుపతి మెడికల్ : నిత్యం యోగా చేయడం వల్ల చదువుపై ఏకాగ్రత పెరిగి విద్యపై పట్టు సాధించవచ్చని సుధారాణి ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి తెలిపారు. తిరుపతి చెన్నారెడ్డి కాలనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర, బాలికల వసతి గృహాల్లో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజయ్యారు. ఆమె మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో పిల్లలు ఒత్తిడిని అధిగమించాలంటే రోజూ గంటపాటు యోగాను అభ్యసించాలని తెలిపారు. అనంతరం 800 మంది విద్యార్థులకు పతంజలి ఎనర్జీ డ్రింక్‌లను అందించారు. కార్యక్రమంలో పతంజలి జిల్లా అధ్యక్షుడు కృష్ణా, కార్యనిర్వాహక కార్యదర్శి పాళ్యం ఎల్లయ్య, తంగరాజు, హరికుమార్, ప్రభాకర్, వేణు, శ్రీహరి, ఉమాదేవి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌కు సంబంధించి ఏపీ స్టేట్ అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ చిరంజీవి నాయుడు, బీసీ హాస్టల్‌కు చెందిన అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ, వార్డెన్లు శ్రీనివాసులు రెడ్డి, శశిక, రవికుమార్, వహమన్నీసా పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

తిరుపతి క్రైం: నగరంలో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం కొర్లగుంటలోని కట్టకిందపల్లెలో చోటుచేసుకుంది. ఈస్ట్ ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు, వాణి(28) భర్త సుబ్రమణ్యంతో కలసి నివాసముంటున్నారు. కడప జిల్లా రాజంపేట మండలం నడుంపేటకు చెందిన హనుమంతు, రత్నమాల దంపతుల కుమార్తె వాణిని, 9 నెలల క్రితం తిరుపతికి చెందిన సుబ్రమణ్యంకు ఇచ్చి వివాహం చేశారు. సుబ్రమణ్యం ప్రైవేటు కంపెనీలోపని చేస్తున్నారు. గత కొంత కాలంగా కుటుంబ కలహాలు చోటుచేసుకోవడంతో, భార్యాభర్తల మధ్య దూరం పెరిగింది. ప్రస్తుతం వాణి 8 నెలల గర్భవతి. కుటుంబ గొడవల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరేసుకుంది. ఆలస్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు ఆమెను కిందకు దించారు. అప్పటికే వాణి మృతి చెందడంతో సమాచారం అందుకున్న ఈస్ట్ పోలీసులు అనుమానాస్పద మృతి కిందకేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. అయితే ఈ సంఘటనపై మృతురాలి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయాల్సి ఉందని తెలిపారు.

రైతులకు రుణమాఫీ ఏదీ?


కిసాన్‌మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి

తిరుపతి సిటీ: జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు మూడవ విడత రుణమాఫీ బకాయిలు ఇంతవరకు బ్యాంకుల్లో జమ కాలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. బైరాగిపట్టెడలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఆదివారం కిసాన్‌మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం ఆ మోర్చా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులకు చెల్లించాల్సిన రుణమాఫీ బ్యాంకుల్లో జమ చేయాలని పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. 2017 మార్చిలో రైతుల ఖాతాల్లో జమ చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఇప్పటికైనా బీజేపీ కార్యకర్తలు రైతులు, ప్రజలపక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గాజుల మండ్యం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిలు నాలుగేళ్లుగా చెల్లించడం లేదన్నారు. అందుకు రైతులకు మద్దతుగా సెప్టెంబర్ 4న గాజుల మండ్యం ఫ్యాక్టరీ వద్ద నిరసన తెలిపేందుకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రెడ్డి, జడ్ఆర్‌యూసీసీ సభ్యుడు కృష్ణమనాయుడు, జిల్లా ప్రచార కార్యదర్శి గుండాల గోపినాథ్ రెడ్డి, వెంకటముని, మనోహర్‌గౌడ్, హరిబాబు రెడ్డి, కిసాన్‌మోర్చా మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలి

తిరుపతి కల్చరల్: యువత సమాజ జేవలో భాగస్వాములై నవ సమాజ ఏర్పాటుకు దోహదపడాలని ఎన్ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీరుగట్టు నగేష్ పిలుపునిచ్చారు. బాలాజీ కాలనీలోని ఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో నవ సమాజ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రస్తుతం యువత విదేశీ సంస్కృతి మోజులో పడి మన సంస్కృతిని విస్మరిస్తూ విలువైన సమయం వృథా చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ హాస్టల్లో చదివే వారికి ప్రభుత్వ మెరుగైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లోనున్న స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.సురేష్ నాయక్ రాష్ట్ర నాయకులు ఎండీ.రఫీ, నాగార్జున, నీలా విజయభాస్కర్, రామ్ మోహన్, సందీప్‌కుమార్, రాజశేఖర నవీన్‌కుమార్, వెంకటేష్, గణేష్, మహిళా అధ్యక్షురాలు లత, జిల్లాలోని 13 నియోజవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇది బైరాగిపట్టెడ రోడ్డు


తిరుపతి రూరల్ మండలం, పానకం పంచాయతీ పరిధిలోని బైరాగిపట్టెడ గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితి

తిరుచానూరు : తిరుపతి రూరల్ మండలం, పానకం పంచాయతీ పరిధిలోని బైరాగిపట్టెడ గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. కనీసం నడవడానికి వీలు లేనివిధంగా బురదగా మారింది. బ్రాహ్మణపట్టు పంచాయతీలోని రామకృష్ణాపురం నుంచి బైరాగిపట్టెడ గ్రామానికి సుమారు 600మీటర్లు దూరం ఉంది. మట్టి రోడ్డు కావడంతో వర్షం వస్తే నడిచి వెళ్లేందుకు వీలులేకుండా బురద గుంటగా మారుతోంది. ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే. కాస్త ఏమరపాటుగా ఉంటే పక్కనున్న పంట పొలాల్లో పడాల్సిందే. పానకం సర్పంచ్ టి.మంగమ్మ కృషి ఫలితంగా ఏడాది క్రితం సీసీ రోడ్డు నిర్మాణానికి తుడా రూ.10లక్షలను మంజూరు చేసింది. ఇక రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తున్న సమయంలో ఈ నిధులతో గ్రామం లోపల ఇంటర్నెల్ రోడ్డుకు తప్ప గ్రామానికి వెళ్లే రోడ్డు వేయకూడదంటూ గతంలో పని చేసిన జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీంతో సీసీ రోడ్డు పనులు ఆగిపోయాయి. గ్రామస్తులకు మాత్రం కష్టాలు తప్పలేదు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి, కష్టాల నుంచి తమను గట్టెక్కించాలంటూ స్థానికులు వేడుకుంటున్నారు.

రాజీవ్‌కు ఘన నివాళి


రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీ చింతామోహన్ తదితరులు


రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుపతి తుడా/అర్బన్ : రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతామోహన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పూతలపట్టు ప్రభాకర్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు శాంతియాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, ఆ పార్టీ నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి, వెంకట నరసింహులు, పీసీసీ కార్యదర్శి దూది రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపీనాథ్, వెంకటరమణ తేజోవతి, మునిలక్ష్మి పాల్గొన్నారు.

నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొలకల మల్లికార్జున ఆధ్వర్యంలో రైల్వే కాలనీలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పీసీసీ అధికార ప్రతినిధి దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు యార్లపల్లి గోపి, నాయకులు మణి, నైనారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



శిల్పారామంలో చిన్నారుల భరతనాట్యం

భరతనాట్యం..భళా

తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం కళాకారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన లక్ష్మీసరస్వతి బృందం కళాకారులు లేఖ్యశ్రీ, దీక్ష, లత, శరణ్య, లిఖిత, జాహ్నవి, తేజు, భావన, నిహారిక, హిమశ్రీ, దీప్తిలు.. శ్రీమన్నారాయణ, శంభోశంభో, ఒకపరికొకపరి వంటి కీర్తనలకు చూడచక్కని హావభావాలతో నర్తించి సభికులను అలరించారు. వీరికి పక్కవాద్య సంగీత సహకారాన్ని శిల్పారామం సిబ్బంది అందించారు.

\- తిరుచానూరు

మహాగణపతి ఉత్సవాలు నవరాత్రులుగా జరపాలి

తిరుపతి సిటీ: ఇప్పటివరకు తిరుపతిలో శ్రీ వరసిద్ధి వినాయకుని ఉత్సవాలను మూడు రోజులు మాత్రమే నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది నుంచి తొమ్మిది రోజులపాటు నవరాత్రులుగా నిర్వహించాలని అధ్యాత్మికవేత్త కేబీసీపీ.సాయి డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడురోజులు గణపతి ప్రతిష్టాకల్పం ఉండడం వల్ల మిగిలిన అయిదు రోజులు యజ్ఞయాగాదులు, చివరి రోజు ఊరేగింపులకు అవకాశం కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. వినాయక నవరాత్రులు జరుపుకునేవారికి బ్రాహ్మణులను ఉచితంగా పంపిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9848043689 సంప్రదించాలని కోరారు.సమావేశంలో మాజీ వీసీ అరుణాచలం, జయచంద్ర, శేఖర్, గంగయ్య, భరద్వాజ్, వెంకటరమణనాయుడు పాల్గొన్నారు.

వినాయక చవితికి
టీటీడీ సహకారం అవసరం

తిరుపతి అర్బన్: నగరంలో ఈనెల 25న నిర్వహించనున్న వినాయక చవితి, 27న నిర్వహించనున్న సామూహిక నిమజ్జన కార్యక్రమాలకు టీటీడీ సహకారం అవసరమని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ సభ్యులు విన్నవించారు. ఈ మేరకు టీటీడీ పరిపాలనా భవనంలో జేఈవో పోలాభాస్కర్‌ను, కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం కలసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. సభ్యులు మాట్లాడుతూ టీటీడీ సహకరించి వినాయకసాగర్ చెరువు గట్టు పటిష్టత, ర్యాంపు నిర్మాణం, తెప్పలు, పుస్తకప్రసాద వితరణ, అన్నమాచార్య కచేరి, కోలాట భజన బృందాల ఏర్పాటు విషయాల్లో మహోత్సవ కమిటీకి తోడ్పాటు అందివ్వాలన్నారు. వినాయకసాగర్ చుట్టూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. వీటన్నింటినీ ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు టీటీడీ సహకరించాలన్నారు. జేఈఓను కలిసినవారిలో కమిటీ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, గుండాల గోపీనాథ్, కరాటే శ్రీను, నవీన్, చందనశ్యామ్, ఊకా విజయకుమార్, వాసు, వెంకటేశ్, డీఎంకె మురళి, గోపిప్రసాద్ ఉన్నారు.

28 నుంచి తిరుమలనంబి అవతార మహోత్సవం

సాక్షి, తిరుమల: వైష్ణవాచార్యులు తిరుమలనంబి అవతార మహోత్సవం ఈనెల 28, 29వ తేదీల్లో నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయ దక్షిణ మాడ వీధిలోని తిరుమలనంబి సన్నిధిలో ఆ రెండు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి. శ్రీవారి భక్తాగ్రేసరుల్లో ఒకరైన తిరుమలనంబి తిరుమలలో జన్మించారు. ఈయన వేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైంకర్యం సేవించి తరించారు. భగవద్రామానుజుల వారికి మేనమామ, గురుతుల్యులు అయిన తిరుమలనంబి ఆయనకు రామాయణ పఠనం చేశారని పురాణాల ద్వారా తెలుస్తోంది. అవతారమహోత్సవాల సందర్భంగా ఈనెల 28న తాతాచార్య వంశీకుల ఆధ్వర్యంలో వాల్మీకి రామాయణ పారాయణం, వేదపారాయణం చేస్తారు. 29న అవతార మహోత్సవాల సందర్భంగా తాతాచార్య వంశీకులకు సన్మానం, తిరుమలనంబి సేవలు, కైంకర్యాలపై సదస్సు జరగనుంది. 24 మంది వైష్ణవ పండితులు ఈ సదస్సులో పాల్గొని ఉపన్యసిస్తారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి వి.జి చొక్కలింగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి.



తిరుపతిలో అవస్థలు చూడతరమా

కురిసింది వానా...

తిరుపతిలో ఆదివారం రాత్రి కుండపోతగా వర్షం కురిసింది. దాదాపు అర్ధగంటపాటు నిరాటంకంగా పడింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. జోరువానకు ఈదురగాలులు తోడవడంతో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలువలు పొంగి ప్రవహించాయి. వెస్టు చర్చి, డీఆర్ మహల్ రోడ్డులోని రైల్వే అండర్ బ్రిడ్జిలో వర్షపు నీరు భారీగా చేరింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఎస్టీవీ నగర్, లక్ష్మీపురం, చంద్రశేఖర్ కాలనీ, అశోక్ కాలనీ, కొర్లగుంట, మారుతీ నగర్, శివజ్యోతి నగర్, గోవింద నగర్, కరకంబాడి రోడ్డు, కొరమీనుగుంట, కట్టకిందపల్లి, రైల్వేకాలనీల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్లలో నుంచి బయటకు వచ్చేందుకు నగరవాసులు ఇబ్బంది పడ్డారు. వాహన దారులకు అష్టకష్టాలు ఎదురయ్యాయి. తిరుమలలోనూ జోరువాన కురిసింది. దుకాణాలు మూతపడ్డాయి. సాక్షి, తిరుమల /తిరుపతి తుడా



తిరుమలలో వర్షంలో తడుస్తూ వెళ్తున్న భక్తులు










world elder's day

నేడు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం



- నాలుగు నెలల్లో 18 మంది మృతి
- జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల ప్రాంతాలను గుర్తించిన రోడ్డు సేఫ్టీ అధికారులు

402 మృత్యు రహదారులు



జిల్లా వ్యాప్తంగా 14 మార్గాల్లో 402 ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు రోడ్డు సేఫ్టీ అధికారులు గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నుంచి జూలై చివరి వరకు జరిగిన 33 రోడ్డు ప్రమాదాల్లో 18 మంది మృత్యువాత పడ్డారు. 16 మంది గాయాలపాలయ్యారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా రహదారుల్లో రోడ్డు సేఫ్టీ బృందాలు పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికలను తయారు చేశారు.

తిరుపతి సిటీ : రహదారి ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలకు రోడ్డు సేఫ్టీ బృందాలు నడుం బిగించాయి. జిల్లాలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకునే ప్రదేశాలను గుర్తించాయి. గత ఏడాది 65 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆ ప్రమాదాల్లో 26 మంది మృతి చెందా రు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై చివరి వరకు 33 రోడ్డు ప్రమాదాల్లో 18 మంది మృత్యువాత



పడ్డారు. 16 మంది గాయాలపాలయ్యారు. తిరుపతి–మదనపల్లె రోడ్డులో భాకరాపేట ఘాట్ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నట్లు రోడ్డు సేఫ్టీ బృందాలు గుర్తించాయి. అలాగే పీలేరు–మదనపల్లె మార్గమధ్యంలో ఎక్కువ మలుపులు ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చిత్తూరు–బెంగళూరు జాతీయ రహదారుల్లో మొగిలిఘాట్ రోడ్డులోను తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే తిరుపతి – తిరుమల ఘాట్ రోడ్డులలో సుమారు 25 మలుపుల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. పీలేరు–చిత్తూరు, పీలేరు –తిరుపతి, పీలేరు –రాయచోటి రోడ్డు మార్గాలలో 18 చోట్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు గుర్తించారు. కుప్పం డిపో పరిధిలోని పలు రహదారుల్లో 30 చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. మదనపల్లె –కదిరి, మదనపల్లె – చిత్తూరు, మదనపల్లె–పీలేరు, మదనపల్లె–గాలివీడు, మదనపల్లె–కడప రోడ్డు మార్గాలలో 50 ప్రాంతాలలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు గుర్తించారు.

ప్రమాదాలకు కారణం

జిల్లా వ్యాప్తంగా రహదారుల్లో నిబంధనలను అతిక్రమించి స్పీడ్‌బ్రేకర్లు వేయడం, రోడ్లు గుంతల మయంగా మారడం, ప్రమాదకరమైన మలుపులు ఉన్న మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రహదారులకు అడ్డంగా చెట్లు ఉండడం, ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు గుర్తించారు. ఈ నివేదికను పరిశీలించి రోడ్డు సేఫ్టీ జిల్లా కమిటీలోని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులతో కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలను తీసుకోనున్నారు.

Danger Zones

Be Alert

జిల్లాలో శిథిల భవనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రమాదాలు జరిగిన సమయంలో పురాతన భవనాలను కూల్చివేస్తామంటూ అధికారులు హడావుడి చేస్తూ ఆతర్వాత పట్టించుకోవడం లేదు. నాలుగైదు దశాబ్దాల కిందట నిర్మించిన ప్రభుత్వ కార్యాలయ భవనాలు, స్కూలు భవనాలు చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్నాయి. పెచ్చులూడి పడుతున్నాయి. భద్రతను ప్రశ్నిస్తున్నాయి. కార్యాలయాల్లో రికార్డులు భద్రపరచలేక, విధులు నిర్వహించలేక సిబ్బంది అవస్థలు వర్ణనాతీతం. వానొస్తే సర్దుకోవడానికే సిబ్బందికి సమయం సరిపోతోంది. పెచ్చులూడి పిల్లలపై పడుతున్న భవనాల దీనావస్థ పలు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొంది. ఈ భవనాలను కూల్చివేసి కొత్తవి నిర్మించాలని ఏళ్లుగా ప్రజలు చేస్తున్న విజ్ఞప్తులు వర్షపు నీటిలో కొట్టుకుపోతున్నాయి. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలపై 'సాక్షి' ఫోకస్..

చిత్తూరులో కార్పొరేషన్ ప్రసూతి భవనం



పడితే బతుకులు శిథిలం

ఎప్పుడేం జరుగుతుందో..



వందేళ్లనాటి వేలవేడు పాఠశాల


శ్రీకాళహస్తి రూరల్: మండలంలో పలుశాఖ ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని భవనాల్లో విధులు నిర్వహిస్తుండగా, మరికొన్ని భవనాలను నిరుపయోగంగా వదిలేశారు. చెర్లోపల్లె ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. తొండమనాడు, తొండమాన్‌పురం దళితకాలనీ, వేలవేడు తదితర ప్రభుత్వ పాఠశాలల భవనాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. చెర్లోపల్లె పాఠశాలలో స్లాబ్ పైకప్పు ఊడిపడిపోవడంతో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. వేలవేడు పాఠశాలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తొండమాన్‌పురం దళిత కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, చెర్లోపల్లె పశు వైద్యశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి.

అధికారులూ.. చూడండిలా



ఇదీ తొండమాన్‌పురం అంగన్‌వాడీ కేంద్రం భవనం

నిలువునా చీలినా..



దుస్థితిలో చెర్లోపల్లె పశువైద్యశాల



పెచ్చులూడుతున్న బండారుపల్లె హైస్కూల్ భవనం

తొట్టంబేడు మండలంలో చోడవరం, రామచంద్రాపురం, బీడీకాలనీ, తాటిపర్తి ప్రాథమిక పాఠశాలల భవనాలు, పిల్లమేడు, పూడి ఉన్నత పాఠశాల భవనాలు దుస్థితికి చేరుకున్నాయి. వర్షం కురిస్తే శ్లాబ్ నుంచి నీళ్లు కారుతుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పలు పాఠశాలల ఆవరణలు పల్లంగా ఉంటుండడంతో వర్షాకాలం బురదమయంగా మారుతున్నాయి. ఏర్పేడు మండలంలో బండారుపల్లె, మునగలపాలెం, పల్లం, పంగూరు, ఏర్పేడు ఉన్నత పాఠశాలల భవనాలు దుస్థితికి చేరుకున్నాయి. పెచ్చులూడిపడుతున్నాయి. గోడలు పగుళ్లు బారాయి. పలుసార్లు స్లాబ్ నుంచి పెళ్లలు రాలి పలువురు విద్యార్థులు గాయపడ్డారు.

–తొట్టంబేడు/ఏర్పేడు

వర్షమొస్తే జలపాతమే..

ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహించే కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వ భవనాల పరిస్థితి తీరు దారుణంగా ఉంది. కుప్పంలో వందేళ్లు పూర్తి చేసుకున్న తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలోని సబ్ ట్రెజరీ, వీఆర్‌ఓల భవనం, సబ్ రిజిస్ట్రార్, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం కార్యాలయాలు జమీందార్ల పాలనలో నిర్మించినవి. పైకప్పు రాలిపోయి ఏ క్షణంలోనైనా కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షం వచ్చిన రోజు సిబ్బంది శుభ్రం చేయడానికే సమయం సరిపోతోంది. – కుప్పం



దెబ్బతిన్న తహసీల్దారు కార్యాలయం భవనం పైకప్పు



వర్షానికి నీరు చేరిన సబ్ ట్రెజరీ కార్యాలయం

వానా..గాలీ ఫ్రీ

సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో పలుపాఠశాలల భవనాలు మరమ్మతులకు నోచుకోక చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్నాయి. సత్యవేడు మండలంలో.. గొల్లపాళెం, శిరుణం బూదూరు(తెలుగు) చమర్తికండ్రిగ, పుదుకుప్పం, దాసుకుప్పం, పీవిపురం, అల్లపుగుంట, కాళమనాయుడుపేట పాఠశాలల భవనాలు ఉరుస్తున్నాయి. వరదయ్యపాళెం మండలంలో నెల్లటూరు, తాగేలి పాఠశాలల భవనాలు ఉరుస్తున్నాయి. పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరి ఉరుస్తోంది. నారాయణవనం మండలంలో చిత్తూరు కండ్రిగ, తుంబూరు దళిత వాడ పాఠశాలలు శిథిలావస్థకు చేరి ఉరుస్తున్నాయి.

–సత్యవేడు



తాగేలిలో దెబ్బతిన్న పాఠశాల భవనం పైకప్పు



ఉరుస్తున్న పోలీసు స్టేషన్ భవనం

కూలితే అంతే..

జిల్లా కేంద్రం చిత్తూరులో నగర పాలక సంస్థకు చెందిన ప్రసూతి భవనం శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం గర్భిణులు వైద్య పరీక్షల కోసం, కాన్పుల కోసం ఇక్కడకు వస్తుంటారు. చిన్నపాటి వర్షం పడినా భవనం మొత్తం ఉరుస్తోంది. పమాదం ఏదైనా జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిసినా అధికారులు నిర్లక్ష్యంగా ఉంటుంన్నారు – చిత్తూరు,అర్బన్



బీటలు వారిన ఎంపీడీవో కార్యాలయం

పలమనేరులోప్రభుత్వ కార్యాలయాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. తహశీల్దార్ కార్యాలయ భవనం బ్రిటీష్ కాలంలో నిర్మించింది. ఇందులోనే సబ్ ట్రెజరీ కార్యాలయం సైతం కొనసాగుతోంది. మూడున్నర దశాబ్దాల కిందట నిర్మించిన ఎంపీడీవో, ఏడీ కార్యాలయాల భవనాలు సైతం శిథిలావస్థకు చేరాయి. పైపెచ్చులు ఊడిపోయాయి. వర్షం కురిస్తే అధికారులెవరూ కార్యాలయాల్లో ఉండని పరిస్థితి నెలకొంది.



కూలేందుకు సిద్ధంగా వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం

నిర్వహణ అధ్వానం

పీలేరులో మూడు దశాబ్దాల కిందట నిర్మించిన పంచాయతీ రాజ్ అతిథి గృహంతోపాటు ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ కార్యాలయ భవనాలు శిథిలా వస్థకు చేరుకున్నాయి. నిర్వహణ లోపంతో ప్రమాదానికి చేరువలో ఉన్నాయి. గుర్రంకొండ మండలంలో సంగసముద్రం, తరిగొండ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదాలకు నిలయంగా మారాయి. తరిగొండ జెడ్పీహైస్కూల్లో ఓగది మొత్తం దెబ్బతింది. భారీ వర్షం వస్తే భవనాలు కూలిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.



తరిగొండ హైస్కూల్ పైకప్పు



పీలేరు పంచాయతీరాజ్ కార్యాలయం



వృద్ధులకు అండగా..!

వారంతా కుటుంబం కోసం జీవితాన్ని ధారపోశారు. సమాజం కోసం సర్వశక్తులు ఒడ్డారు. దశాబ్దాల పరుగులో కొందరు అలసిపోయారు. నేడు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో అవిశ్రాంత సేవకులు, అయినవారి ప్రేమకు దూరమై, ఆశ్రమాలకు చేరువైన వృద్ధులకు ప్రభత్వాలు కల్పించిన హక్కులు,చట్టాలు, పథకాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.. – మదనపల్లె సిటీ

తల్లిదండ్రుల పోషణను విస్మరిస్తే వారిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయి. వృద్ధులను పట్టించుకోకుంటే వారికి చట్టం అండగా ఉంటుంది. చట్టం పరిధిలో వారికున్న హక్కులివీ...

Happy Elders Day

వేధింపుల నుంచి రక్షణ కోసం...

వృద్ధుల్లో 30 శాతానికిపైగా వేధింపులకు గురవుతున్నట్లుగా అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం పలు చట్టాలను రూపొందించింది. కుమారులు, కోడళ్లు, ఇతర బంధువుల దూషణలు, చిత్రహింసలతో ఇబ్బంది పడే వారి రక్షణ కోసం 'జాతీయ వయోశ్రీ యోజన' పేరిట నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. వృద్ధుల్లో అధికశాతం వైకల్యాలు, వ్యాధులతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నవారే ఉన్నారు. మలిదశలో ఆసరాగా నిలవాల్సిన పిల్లలు కన్నవారిని ఆశ్రమాలు, ఇతర చోట్ల చేరుస్తున్న సంఘటనలు కోకొల్లలు. దీంతో వృద్ధులకు ఒంటరితనం శాపంగా మారింది. సామాజిక భద్రత పథకాలు వారికి అంతగా ఉపయోగపడడం లేదు. వృద్ధుల సంరక్షణ కోసం 2007లో కేంద్రప్రభుత్వం 'తల్లిదండ్రులు,పెద్దల పోషణ, సంక్షేమ చట్టం' తీసుకొచ్చింది. అమలు చేయడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడి ఉంది.

ప్రభుత్వ రక్షణ..

1999 జనవరి 13న జాతీయ వృద్ధుల పాలసీని ప్రభుత్వం ఆమోదించింది. సంక్షేమ చర్యలను వేగవంతం చేయడానికి వృద్ధులకు ప్రయోజనం కలిగించడంలో సాధికారత కల్పిం చడానికి చర్యలు తీసుకుంది.

అసంఘటిత రంగంలో పనిచేసే వారి భద్రతకు పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేసింది.

ప్రతి 3–4 జిల్లాలకు వృద్ధులకు గృహాలు, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు. నగరాల లోపల, నగరాల మధ్య ప్రయాణానికి బస్సులు, రైలులో 30 శాతం ప్రయాణ చార్జీల తగ్గింపు, పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ తదితరాలు తక్షణ సెటిల్‌మెంట్

ఫించన్లు

ప్రభుత్వం 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ఫించన్ కింద ప్రతి నెలా రూ.1000 అందిస్తుంది.



ఐడీ కార్డులు

ప్రతి సీనియర్ సిటిజన్‌కు కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఐడీ కార్డులు ఇస్తున్నారు. ఈ ఐడీ కార్డు ఆధారంగా వృద్ధులు ప్రభుత్వ రాయితీలు పొందవచ్చు.

బీమా..ధీమా

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వృద్ధుల కోసం అనేక పథకాలు అందిస్తోంది. జీవనధార యోజన, సీనియర్ సిటిజన్ యూనిట్ యోజన, మెడికల్ ఇన్సూరెన్స్ పథకాలు ఉన్నాయి.

అన్నపూర్ణ యోజన

మాజీ ప్రధాని వాజ్‌పాయ్ వృద్ధుల ప్రయోజనం కోసం అన్నపూర్ణ యోజన అనే పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో ఉన్నవారికి ప్రతి నెల పది కిలోల బియ్యాన్ని అందిస్తారు.

ఆరోగ్య భద్రత పథకం

ఆరోగ్యభద్రత కింద వృద్ధులకు ఈఎస్‌ఐ ఆస్పత్రిలో ఉచిత చికిత్స అందిస్తారు. 65 ఏళ్లు దాటిన వారు ఈఎస్‌ఐ గుర్తింపు పొందిన ఆస్పత్రుల్లో అన్ని రకాల రుగ్మతలకు ఉచితంగా చికిత్స పొందవచ్చు. ఇంకా పలు పథకాలు ఉన్నాయి.